విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 29, జనవరి 2024 | 8 పేజీలు

వైఎస్ కుటుంబ పాలనకు స్వస్తి పలకాలి: బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: వైఎస్ కుటుంబ పాలనకు స్వస్తి పలకాలని టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి పిలుపునిచ్చారు. పులివెందుల పట్టణంలో పలు ప్రాంతాలల్లో ఆదివారం టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా విచ్చేసిన బిటెక్ రవికి ఆయా ప్రాంత ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్బంగా టిడిపి, జనసేన కూటమి రూపొందించిన మేనిఫెస్టోను ఆయన ప్రజలకు క్లుప్తంగా వివరించారు. అనంతర ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ, జనసేన కూటమికి అనుకూల పవనాలు వీస్తున్నాయన్నారు. జగన్ అరాచక పాలనకు అంతమొందంచాలన్న భావన ప్రజల్లో ఉందన్నారు. వైసీపీ పాలనలో అన్ని రంగాలు నిర్వీర్య మైపోయా యన్నారు. జగన్ -2లో

అన్నమయ్య జిల్లా కలెక్టర్‌గా ముత్తిమ్‌బాకు అభిశిక్త్ కిషోర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్ గా ముత్తిమ్ బాకు అభిశిక్త్ కిషోర్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం పలు జిల్లా కలెక్టర్ల బదిలీలలో భాగంగా అన్నమయ్య జిల్లాకు నూతన కలెక్టర్ ను నియమించింది. ప్రభుత్వ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ లో జాయింట్ సెక్రటరీగా పనిచేస్తున్న అభిశిక్త్ కిషోర్ ను బదిలీ చేసింది. 2015 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన అభిశిక్త్ కిషోర్ మొదటిసారిగా జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టను న్నారు. ప్రస్తుతం జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఇన్చార్జి కలెక్టర్ గా పని చేస్తున్నారు. త్వరలోనే నూతన కలెక్టర్ గా అభిశిక్త్ కిషోర్ బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలియ వచ్చింది.

క్రీడలతోనే దేశానికి పేరు ప్రఖ్యాతలు -3లో

అట్టహాసంగా ప్రారంభమైన జాతీయస్థాయి అండర్ 14 కబడ్డీ పోటీలు

కాంగ్రెస్‌కు పూర్వ వైభవం వచ్చేనా?

నేడు కడప నగరంలో వై.ఎస్.షర్మిల రెడ్డి - నాయకులు, కార్యకర్తలతో సమావేశం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఏ.పి.సి.సి అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిళరెడ్డి తన సొంత జిల్లా కడప పర్యటనకు సోమవారం వస్తున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో పర్యటించిన షర్మిల వై.సి.పి ప్రభుత్వం, ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పై తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. ఈ క్రమంలో జిల్లా పర్యటన చేస్తున్న ఆమె జిల్లాలోని సమస్యలు, జగన్మోహన్ రెడ్డి పైన, మాజీమంత్రి వై.ఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో జరుగుతున్న పరిణామాలపై ఎలా స్పందిస్తారన్నది ఆసక్తిగా మారింది. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు తీసుకోవాల్సిన చర్యల పై పార్టీ నాయకులతో విస్తృతంగా చర్చలు జరపనున్నారు. ఇప్పటికే మాజీమంత్రి అహ్మదుల్లా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోగా, పలు పార్టీలకు చెందిన మరికొంత మంది నాయకులు పార్టీలో చేరనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. వై.ఎస్ షర్మిల సోమవారం కడప నగరంలోని జయరాజ గార్డెన్స్‌లో నిర్వహించే కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో నిర్వహించే సమావేశంలో పాల్గొననుంది. పార్టీ పటిష్టతకు తీసుకోవాల్సిన చర్యలపై దిశ దశ నిర్దేశించనుంది. షర్మిల రెడ్డి పి.సి.సి అధ్యక్షురాలు అయిన వెంటనే రాష్ట్రంలోని 13 జిల్లాల్లో పర్యటిస్తోంది. ఇప్పటికే 11 జిల్లాల్లో ఆమె పర్యటించింది. చివరగా సోమవారం కడప, కర్నూలు జిల్లాల్లో పర్యటించనుంది. షర్మిలరెడ్డి వై.సి.పి ప్రభుత్వంపైన, జగన్మోహన్ రెడ్డిపైన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తోంది. ఆ పార్టీ హయంలో అభివృద్ధి కుంటుపడిందని,అవినీతిమయం అయ్యిందని,జగన్మోహన్ రెడ్డి తన తండ్రి ఆశయాలను నెరవేర్చడంలో విఫలమయ్యారని తీవ్రంగా విమర్శిస్తోంది. ఈ క్రమంలో షర్మిలరెడ్డి కడప పర్యటనకు వస్తున్నారు. వై.ఎస్.ఆర్ హయంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు, కడప -బెంగుళూరు రైల్వే నిర్మాణం, ఉక్కుకర్మాగారం నిర్మాణం పనులు చేపట్ట లేదు. సాగునీటి ప్రాజెక్టుల్లో నీరు వున్నా పంట కాలువలు లేక పోవడంతో రైతులకు సాగునీరు అందడం లేదు. అలాగే కడప -బెంగుళూరు రైల్వే నిర్మాణం ముందుకు సాగడం లేదు. ఉక్కుకర్మాగారం నిర్మాణానికి ఇప్పటికే జగన్మోహన్ రెడ్డి రెండుసార్లు శంకుస్థాపనలు చేసినా నిర్మాణాలు చేపట్టలేదు. అన్నమయ్య ప్రాజెక్టు వరదల్లో కొట్టుకు పోయి రెండు సంవత్సరాలు కావస్తున్నా పునర్ నిర్మాణ చర్యలు చేపట్టలేదు. అలాగే మాజీమంత్రి వై.ఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుల పై చట్టపరంగా తీసుకోవాల్సిన చర్యల పై జరుగుతున్న జాప్యం పై జఎండగట్టే అవకాశాలు వున్నాయని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే ఈ కేసులో వై.ఎస్ భాస్కర్ రెడ్డి జైలులో వుండగా, ఎం.పి వై.ఎస్ అవినాష్ రెడ్డి బెయిల్‌పై వున్నారు.

పార్టీలో చేరికలు: కాంగ్రెస్ పార్టీకి దూరంగా వున్న పలువురు మాజీ కాంగ్రెస్ నాయకులతో పాటు తెలుగుదేశం, వై.సి.పి నాయకులు షర్మిల చేరే అవకాశాలు వున్నాయని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. ఇప్పటికే మాజీమంత్రి అహ్మదుల్లా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మరో మాజీ మంత్రితో చర్చలు జరిపగా,. -2లో

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గాలివీడు: మహిళా సంక్షేమం, సాధికారతే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ఆదివారం గాలివీడులో జరిగిన వైఎస్ఆర్ ఆసరా నాల్గవ విడత సదస్సులో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ మహిళల మోములో చిరునవ్వులు చూడాలన్నదే సీఎం జగన్ ధ్యేయమన్నారు.తన పాదయాత్రలోనూ,ఎన్నికల మ్యానిఫెస్టోలో ఎన్నికల నాటికి ఉన్న డ్వాక్రా రుణాలను నాలుగు విడతల్లో మాఫీ చేస్తామని చెప్పి,నేటితో ఆ హామీని సంపూర్ణంగా అమలు చేసి సీఎం జగన్ మాట నిలబెట్టుకున్నారన్నారు.వైఎస్ఆర్ ఆసరా ద్వారా రాయచోటి నియోజక వర్గంలోనే నూరు కోట్ల రూపాయలకు పైగా లబ్ది చేకూరిందన్నారు.డ్వాక్రా సంఘాలను జగన్ ప్రభుత్వం బలోపేతం చేస్తోందన్నారు. పేదలకు భూపట్టాలను ఇవ్వడం జరుగుతోందన్నారు. అసైన్మెంట్ కమిటీ పట్టాల పంపిణీ, చుక్కలభూముల సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు.టిడిపి అధికారం లోకి వస్తే జిల్లాకేంద్రంగా రాయచోటిని తీసేసి మదనపల్లెను చేస్తామని చంద్రబాబు చెప్పుచున్నా రని, రాయచోటి జిల్లా కేంద్రాన్ని తరలించడం చంద్రబాబు వల్లే కాదు ఎవరి వల్లా కాదన్నారు. చంద్రబాబు హయాంలో చెప్పుకోవడానికి శాశ్విత అభివృద్ధి పథకం ఒక్కటైనా ఉందా అని ప్రశించారు. వైఎస్ఆర్ ఆసరా నాల్గవ విడతలో గాలివీడు మండలంలోని 674 సంఘాలకు రూ 4.03 కోట్లు విలువ చేసే మెగా చెక్ ను ప్రజా ప్రతినిధులుతో కలసి ఎంఎల్ఏ అందచేశారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు వేదమూర్తి రెడ్డి,మండల కన్వీనర్ యదుభూషన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లు కర్ణపు విశ్వనాథ రెడ్డి, వండాడి వెంకటేశ్వర్లు,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆవుల నాగభూషన్ రెడ్డి,వైస్ ఎంపిపి శ్రీనివాసులు,మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి, గుమ్మా అమరనాధ రెడ్డి,సర్పంచ్ మిట్టపల్లె లక్ష్మీదేవమ్మ,మండల జె సి ఎస్ కన్వీనర్ నల్లాబత్తుని వెంకట రెడ్డి,వైసీపీ నాయకులు మద్దిరాల భానుమూర్తి రెడ్డి,బండి పరశురాం, సచివాలయ కన్వీనర్ నిజామోద్దీన్,వెంకట శివారెడ్డి,సమీర్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ రెడ్డిని ఓడించేందుకు జనం సిద్ధం: బత్యాల

విశాలాంధ్ర -రాజంపేట: జగన్ రెడ్డి దురాగతాలకు ప్రజా కోర్టులో శిక్ష పడే సమయం ఆసన్నమైందని, ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని జగన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నేతలు చెబుతుంటే మరోవైపు ప్రజలు కూడా వారిని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి బత్యాల చెంగల్ రాయుడు తెలియజేశారు.ఆదివారం బత్యాల భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి అహంకారానికి, వైయస్సార్సీపీ అరాచక పాలనకు స్వస్తి పలికేందుకు రైతులు, యువత, ప్రభుత్వ ఉద్యోగులు సిద్ధమయ్యారని తెలిపారు.రాష్ట్రాన్ని పూర్తిగా నాశనం చేసిన వైయస్సార్సీపి పార్టీ ప్రజలకు అవసరం లేదని, ఎన్నికల తర్వాత ఆ పార్టీ కనుమరుగవుతుందని జోష్యం పలికారు. రానున్న కురుక్షేత్ర ధర్మ యుద్ధంలో టిడిపి, జనసేన కూటమి విజయం తధ్యమని అన్నారు.ఈ ఐదేళ్ళలో జగన్ రెడ్డి ఒక ప్రాజెక్టు కూడా నిర్మించలేదని, టిడిపి అధికారంలో ఉంటే సాగునీటి ప్రాజెక్టులన్ని పూర్తవుతాయని తెలియజేశారు. కొత్త కొత్త పన్నులతో జగన్ రెడ్డి జనాన్ని జలగలా పీల్చేస్తున్నాడని ఆరోపించారు. వైయస్సార్సీపి బాధితులే టిడిపి స్టార్ట్ క్యాంపెయినర్లని వివరించారు. విద్యుత్తు, మధ్యము, నిత్యావసర ధరలు, -2లో

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ డిజిటల్ లైబ్రరీ ప్రారంభం

విశాలాంధ్ర - వీరబల్లి : అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం ఉప్పరపల్లిలో ఉన్నటువంటి జడ్పీ హైస్కూల్లో రూ.2.25 లక్షలతో డిజిటల్ లైబ్రరిని ఇంచార్జి కలెక్టర్ ఫర్మాన్ అహమద్ ఖాన్ జడ్పీ ఛైర్మెన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాద్ రెడ్డి, ఎంపీడీఓ మల్లీశ్వరి, తహసీల్దార్ మహేశ్వర్ రెడ్డి, రాజంపేట వైసీపీ నాయకులు గాలివీటి మదన్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాధ్యత ఎరిగిన స్థానికుడు కిరణ్ ఐసీఎంఆర్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసర్చ్ సీనియర్ ఫెలో మాట్లాడుతూ చదుకుంటేనే జ్ఞానవంతులవుతారు విద్యాధికులవుతారు. తద్వారా అభివృద్ధి చెందుతారు. పిల్లల భవిషత్తు బాగుండాలంటే పుస్తకాలతో స్నేహం చేయాలి అందుకనే నేను మీకు పుస్తకాలను దగ్గరకు తెచ్చాను అందుకనే నేను ఈ లైబ్రరిని ప్రారంభించాను. పిల్లలందరూ ప్రతిరోజూ లైబ్రరీ లొ గడపండి జ్ఞానవంతులుకండి అంబేద్కర్ చరిత్ర చదవండి ఎలా చదవాలో మీకు దోహదపడుతుంది. అంబేద్కర్ ఆలోచన విధానానికి నావంతు తోడ్పాటు ఎల్లవేళలా ఉంటుందని మీకు ఏ అవసరం వచ్చిన నన్ను అడగవచ్చు అన్నారు. ఇంచార్జి కలెక్టర్ మరియు అమర్నాద్ రెడ్డి మాట్లాడుతూ అంబేత్కర్ పేరు మీద లైబ్రరీ ఓపెన్ చేయడం సంతోషంగా ఉందన్నారు.

పూర్వపు విద్యార్థుల సమావేశం

విశాలాంధ్ర- పులివెందుల: సింహాద్రిపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఆ పాఠశాల పూర్వపు విద్యార్థులు సమావేశమయ్యారు. ఆ మేరకు 1977-78 బ్యాచ్కి చెందిన విద్యార్థులందరూ ఒక చోట సమావేశమై వారి అనుభవాలు, అప్పటి పరిస్థితులను నెమరువేసు కున్నారు. వివిధ రంగాలలో స్థిరపడిన వారి వివరాలను ఒకరినొకరు తెలుసుకున్నారు. సుమారు 49సంవత్సరాల తర్వాత వారందరు ఒక చోట చేరడం వారికి ఎంతో ఆనందాన్నిచ్చింది. ఒకరికొకరు ఆప్యాయతగా పలుకరించుకున్నారు. అలాగే వారి కుటుంబ యోగ ఆరోగ్య క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. అనంతరం అప్పటి గురువులు మూరారెడ్డి, వీరనారాయణరెడ్డి, లక్ష్మిరెడ్డి, చెంచిరెడ్డి, సోమేశ్వర్లు, గంగిరెడ్డి, కృష్ణమూర్తిలను సన్మానించారు. కార్యక్రమం లో పూర్వపు విద్యార్థులు శివశంకర్రెడ్డి, భాస్కర్రెడ్డి, ప్రతాప్రెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు. అందరూ ఒకేచోట చేరి సహపంక్తి భోజనం చేయడం వారిని ఎంతో ఉత్సాహం ఉల్లాసానానికి గురిచేసింది. అవకాశం అదృష్టం అంటూ ఉంటే మరోసారి కలుసుకుందామంటూ వారందరూ వీడ్కోలు చెప్పుకున్నారు.

...జనం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి) ఆర్టీసీ చార్జీలు గత ప్రభుత్వం కంటే ఐదు రెట్లు పెరిగాయని, టిడిపి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తే జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఇసుక సామాన్యులకు అందనంత దూరాన చేరిందని అన్నారు. వైసిపి అసమర్ధ పాలన వలన రాష్ట్రంలో అప్పులు పెరిగి భారీగా పెరిగిన వడ్డీల భారం ప్రజలపై పడుతోందని ఆవేదన చెందారు. జగన్ రెడ్డి ఓ తెలివైన రాజకీయ వ్యాపారి అని ఆరోపించారు. తాడేపల్లి ప్యాలెస్ కు నేరుగా డబ్బులు చేరవేసేందుకే మద్యం దుకాణాలలో ఆన్లైన్ చెల్లింపులు లేవని ఆరోపించారు. నాసిరకం మద్యం వలన సుమారు 35 లక్షల మంది ఆసుపత్రి పాలవగా 30 వేల మంది మరణించారని వివరించారు. ఈ సైకో ముఖ్యమంత్రిని తరిమికొట్టి వైసిపి పార్టీని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఇందుకు కేవలం 74 రోజులు మాత్రమే మిగిలి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

...స్వస్తి పలకాలి

(మొదటి పేజీ తరువాయి)పాలన విసిగి వేసారిపోయిన ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. ఈ స్థితిలో మళ్లీ టీడీపీకి పట్టం కట్టాలన్న ఆలోచన ప్రజలకు కలుగుతోందన్నారు. అందుకే తాము కూడా పులివెందుల నియోజకవర్గ పరిధిలో ప్రచారం ఉధృతం చేశామన్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. వైసీపీ దుష్టపాలనకు చరమగీతం పాడి టీడీపీ అధికారంలోకి రావాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గండి మడుగును ఆధ్యాత్మిక క్షేత్రంగా అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- గాలివీడు: గండి మడుగు ఉమా మహేశ్వర స్వామి ఆలయాన్ని గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రంగా అభివృద్ధి చేస్తామని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గండి మడుగు ఉమా మహేశ్వర స్వామి ఆలయం వరకు రూ.27.50 లక్షల నిధులతో నిర్మించిన సిసి రోడ్డును ఆయన ప్రారంభించారు.అనంతరం ఉమా మహేశ్వర ఆలయం,పాలేటి గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర స్థలమైన గండి మడుగును ఆధ్యాత్మికంగా, పర్యాటకంగానూ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు.అనంతరం వైఎస్ఆర్ వెలిగల్లు ప్రాజెక్ట్ ను ఆయన సందర్శించి ప్రాజెక్ట్లోని నీటి నిల్వలపై ఆరా తీశారు. ఈకార్యక్రమం లో సింగల్ విండో అధ్య క్షుడు వేద మూర్తి రెడ్డి,వైస్ ఎంపిపి మిట్టపల్లె యదు భూషన్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ వండాడి వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆవుల నాగభూషణ రెడ్డి,సర్పంచ్ షేక్ నఫీస్ జాకీర్ హుసేన్,సర్పంచ్ ఉమాపతి రెడ్డి,వైకాపా నాయకులు బ్రహ్మానంద రెడ్డి,తంగాల గోపాల్,విశ్వనాధ రెడ్డి, టెంపుల్ చైర్మన్ ప్రసాద్ బాబు, నాగేశ్వరమ్మ, మనోహర్ రెడ్డి,నాగ భూషణ నాయుడు, పరశు రాం,ఖలీల్ బాష,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అప్పులు తప్ప అభివృద్ధి శూన్యం: పుత్తా

విశాలాంధ్ర- చెన్నూరు : రాష్ట్రంలో అభివృద్ధి లేదని అప్పు లు మాత్రం విపరీ తంగా రాష్ట్రంపై ఉన్నా యని ముఖ్యంగా గిరి జన ప్రాంతాల్లో అభి వృద్ధి జాడ కనపడడం లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని బలసిం గాయపల్లె గ్రామ పంచాయతీలో గ్రామ నాయకుడు లేవాకు శివారెడ్డి ఆధ్వర్యంలో మండలాధ్యక్షుడు కల్లూరు విజయ భాస్కర్రెడ్డి అధ్యక్షతన బాబుష్యూరిటీ - భవిష్యత్కు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీ రామాపురం, దౌలతాపురం, యానాదికాలనీ ప్రాంతాలలో ఎస్టీలు అధికంగా ఉన్నప్పటికీ రోడ్లు కూడా సక్రమంగా లేవని వసతులు అధ్వాన్నంగా ఉన్నాయని ఆయన మండిపడ్డారు. రాబోవు ఎన్నికలలో టీడీపీ అధికారంలోకి వస్తుందని మీకు మంచిరోజులు వస్తాయన్నారు. అలాగే వారికి అవసరమైన వాటిని ఆయన సొంత నిధుల తో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.కనుక రెండు నెలల్లో ఎన్నికలు ఉ న్నాయని మనందరం టీడీపీని గెలిపించు కోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో నాయకులు ఎల్.విజయప్రతాప్రెడ్డి, ఒ.విజయ భాస్కర్రెడ్డి, పి.రామ్మూర్తి రెడ్డి, ధర్మారెడ్డి, ఎల్.వెం కట సుబ్బారెడ్డి, రవీంద్రనాథ్రెడ్డి, సాయికుమార్, కెవి సుబ్బారెడ్డి, ఎల్.నారాయణరెడ్డి (ఎల్ఎన్ఆర్), మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇందిరెడ్డి శివారెడ్డి, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు కుంచం రామ కృష్ణారెడ్డి, రాష్ట్ర రైతు సంఘం నాయకుడు మల్లి కార్జునరెడ్డి, సీనియర్ మైనార్టీ నాయకులు షబ్బీర్ హుసేన్, మండల క్లస్టర్ ఇన్చార్జి బుజ్జన్న, సీనియర్ నాయకులు ఆవుల బసిరెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ రామకోటిరెడ్డి, జడ లక్ష్మీనారా యణ, ఆవుల పవన్కుమార్రెడ్డి, పాలగిరి సుదర్శన్ రెడ్డి, వేల్పుల సుబ్రమణ్యం, మండల ఐటీడీపీ ఛాంపియన్ మణికంఠ, పాలగిరి పెద్ద సుబ్బారెడ్డి, టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్కు పూర్వ వైభవం దక్కేనా?

(మొదటి పేజీ తరువాయి) ఆయన సున్నితంగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. వై.సి.పి.,తెలుగుదేశం పార్టీల నుండి టికెట్లు లభించని నాయకులు కాంగ్రెస్ వైపునకు ఆకర్షితులు కావడం ఖాయమంటూ కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

జగన్ సొంతమైన వారసత్వం: గత నాలుగు దశాబ్దాలకు పైగా వై.ఎస్ కుటుంబాన్ని జిల్లా ప్రజలు ఆదరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ సహకారంతో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యేగా , మంత్రిగా, ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత భార్య వై.ఎస్ విజయమ్మ ఎమ్మెల్యేగా, ఆయన సోదరుడు వై.ఎస్ వివేకానందరెడ్డి ఎమ్మెల్యే,ఎం.పి, మాజీమంత్రిగా పని చేశారు. ఆ తర్వాత జగన్మోహన్ రెడ్డి కడప ఎం.పిగా ఎన్నికయ్యారు. వై.ఎస్సార్ మరణానంతరం జగన్మోహన్ రెడ్డి పార్టీ ఏర్పాటు చేసి 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసి వై.ఎస్సార్ వారసుడుగా గుర్తింపు పొందారు. ఈ క్రమంలో షర్మిల జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా తానే వై.ఎస్.ఆర్ వారసురాలు అంటూ రాజకీయం చేస్తుండడంతో ఆమె ఏ మేరకు విజయవంతం అవుతోందన్నది చర్చనీయాంశమైంది.

కాంగ్రెస్ పటిష్టం అయ్యేనా: ఓదార్పు యాత్రలో వున్న వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అరెస్టు అయ్యాక అన్న కోసం పాదయాత్ర చేపట్టిన షర్మిల తాను రాజశేఖర్ రెడ్డి బిడ్డను, జగనన్న వదిలిన బాణాన్ని అంటూ జగన్ కు అండగా నిలిచారు. ఆ తర్వాత కుటుంబ పరిణామాల నేపథ్యంలో దూరమవుతూ కనిపించిన షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టారు. జగన్ పై విబేధాల వార్తల పై అక్కడ స్పందిస్తూ జగనన్నతో విభేదాలు వుంటే అక్కడ పార్టీని పెడతాను కానీ ఇక్కడ ఎందుకు పార్టీ పెడుతానని మాట్లాడడం జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బాధ్యతలు చేపట్టాక ఆమె బాణం ప్రధానంగా జగన్ పైనే ఎక్కు పెట్టారు. ఈ పరిస్థితుల్లో సొంత జిల్లాలో రాజశేఖర్ రెడ్డి వారసత్వాన్ని తన వైపునకు తిప్పుకున్న జగన్మోహన్ రెడ్డి పై ఏ మేరకు పోరాడుతారు.

రాజకీయంగా కాంగ్రెస్ పార్టీని ఏ విధంగా పటిష్టం చేస్తారన్నది చర్చ సాగుతోంది. ఈసారి ఎన్నికల్లో పోటా పోటీగా పోరు సలపనున్న వై.సి.పి, తెదేపాల మధ్య ఎలాంటి వ్యూహంతో ముందుకు వెలుతా రన్నది చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ ఎన్ తులసిరెడ్డి మాట్లాడుతూ వై.ఎస్ షర్మిల రాష్ట్రంలో చేపట్టిన పర్యటనకు విశేష స్పందన లభిస్తోందన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి భవిష్యత్ రాబోతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ఉక్కుకర్మాగారం ఏర్పాటు చేయడం తథ్యమన్నారు.

క్రీడాకారులకు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర - రామాపురం : మండలంలోని చిట్లూరు పంచాయితీ పాలన్నా గారి పల్లి సమీపంలో ఆదివారం మహమ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో ఛాంపియన్ క్రికెట్ టోర్నమెంటును నిర్వహించారు. ఈ ఈ ఛాంపియన్ క్రికెట్ టోర్నమెంట్లో యూసుఫ్ జట్టుపై ఆరిఫ్ ఖాన్ జట్టు విజయం సాధించారు. గెలుపొందిన ఆరీఫ్ ఖాన్ జట్టుకు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లా. అంజాద్ ఖాన్. అలీ. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరుకు తరలిన భవన సంఘం కార్మికులు

విశాలాంధ్ర-వేంపల్లె: ప్రొద్దుటూరులో ఆదివారం కడప జిల్లా 5వ మహాసభల సందర్భంగా నిర్వహించిన భవన కార్మిక సంఘం సమావేశానికి వేంపల్లె నుంచి ఆ సంఘం కార్మిక నాయకులు రామాంజనేయులు, దస్తగిరి ఆధ్వర్యంలో తరలివెళ్లారు. దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రొద్దుటూరులో భవన సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు, దస్తగిరిలు మాట్లాడుతూ భవన కార్మికుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందన్నారు. తమకు రావాల్సిన సంక్షేమ పథకాలపై ప్రభుత్వం ఇంత వరకు దృష్టి సారించలేదన్నారు. దీని వల్ల భవన కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. తమ న్యాయమైన సమస్యల సాధన కోసం మరిన్ని ఉద్యమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు. కావున ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను సానుకూల వాతావరణంలో పరిష్కరించాలని వారు కోరారు.

కడప బిజెపి పార్లమెంట్ కన్వీనర్గా బొమ్మన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సాధారణ ఎన్నికల నేపథ్యంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి నేడు రాష్ట్ర వ్యాప్తంగా పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్లను ప్రకటించారు. ఈ సందర్భంగా బిజెపి కడప పార్లమెంట్ నియోజక వర్గ కన్వీనర్ గా బొమ్మన సుబ్బా రాయుడు పేరును అనౌన్స్ చేశారు. గత 10 ఏళ్ళుగా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ ప్రజలకు సేవలు చేస్తునందుకు తన సేవలు గుర్తించి బొమ్మన సుబ్బారాయుడు ను ఎంపిక చేసినట్లు బీజేపీ రాష్ట్ర అధినాయ కత్వం తెలిపింది.. బొమ్మన సుబ్బా రాయుడు మాట్లాడుతూ తనని పార్లమెం ట్ కన్వీనర్గా నియమించినందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి , బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్, రాష్ట్ర సంఘటన కార్యదర్శి మధుకర్ జీ, రాజ్య సభ సభ్యు లు సీఎం రమేష్ నాయుడు , మాజీ మంత్రి, ఆదినారాయణ రెడ్డి , వంగల శశి భూషణ్ రెడ్డి రాష్ట్ర, జిల్లా నాయకులకు, కార్య కర్తలకు ధన్యవాదములు తెలిపారు.

టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-గాలివీడు: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీడీపీ కార్యకర్త రామాంజనేయులు అలాగే గాయపడిన గణేష్ కుటుంబా లకు రూ.50 వేల చొప్పున రెండు కుటుంబా లకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందివ్వనున్నట్లు ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు చెంచు వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని గోరాన్ చెరువు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు రామాం జనేయులు,గణేష్ లు శనివారం పిలేరులో చంద్రబాబు సభకు వెళ్లి వస్తుండగా మార్గమ ధ్యంలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందడం,ఇంకొకరు తీవ్ర గాయలపాలవ్వడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. తక్షణ కర్తవ్యంగా తనవంతు వారి ఇరువురి కుటుంబాలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు స్పష్టం చేశారు.

యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుల నియామకం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్య క్షులు లక్కరాజు రామారావు ఆదేశాల మేరకు కడప జిల్లా అధ్యక్షులు బండి సుమంత్ కుమార్ జిల్లాలోని జమ్మలమడుగు, మైదుకూరు, కమలాపురం అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి జమ్మలమడుగు గంధం సునీల్ కుమార్, మైదుకూరు కొత్తపల్లి మల్లికార్జున రెడ్డి, కమలా పురం ఆది శివప్రసాద్ లను నియోజకవర్గ అధ్యక్షులుగా నియ మించి ఆదివారం నగరంలోని యూత్ కాంగ్రెస్ కార్యాలయంలో నియామక పత్రాలు అందజేశారు. సుమంత్ కుమార్ మాట్లాడుతూ కడప జిల్లాలో యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో యూత్ కాంగ్రెస్ క్రియాశీలకంగా పని చేయాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆదేశాలకు అనుకూలంగా యువత యొక్క సమస్యల పై పోరాడాలని దేశంలో రాహుల్ గాంధీ ప్రధాని చేయుటకు కృషి చేయాలని రాష్ట్రంలో విద్యార్థి నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై వారికి అండగా ఉంటూ పోరాటంలో యూత్ కాంగ్రెస్ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ప్రొద్దుటూరు పులివెందుల బద్వేలు అసెంబ్లీ అధ్య క్షులు వంశీ యాదవ్, కొమ్మిది శ్రీ సాయి, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని 14 సచివాల యాల లో గ్రామ స్వరాజ్యం రావాలని లక్ష్యంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజల వద్దకే అధికారుల పాలన కొనసాగించాలని గ్రామ స్వరాజ్యాన్ని కోరుకు న్నారని అందులో భాగంగానే మండలంలో 14సచివాల యాలు, రైతుభరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని మల్లెపల్లె, ముడమాల, నాగిశెట్టిపల్లె, రేకులకుంట పంచాయతీల లోని నూతన సచివాల యా భవనాలను రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి చైర్మెన్ ఇరగం రెడ్డి తిరుపాల్‌రెడ్డి మరియు స్థానిక సర్పంచ్ల తో కలిసి నూతన భవనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారి మఠం జడ్పీటీసీ ముత్యాల రామగోవిందారెడ్డి, ఎంపీపీ వీరనారా యణరెడ్డి, సోమిరెడ్డిపల్లె సహకార పరపతి సంఘం చైర్మెన్ నేలటూ రు సుబ్బారెడ్డి, మేకల రత్నకుమార్ యాదవ్, మండల కన్వీనర్ రాజానాయుడు, జోగయ్య, సర్పంచ్‌భర్త పెద్దిరెడ్డి, నిత్య పూజారెడ్డి, శీలం రామగురివిరెడ్డి, కొండా వెంకట్రామి రెడ్డి, సర్పం చ్ తండ్రి సుబ్బారెడ్డి, పంచాయ తీరాజ్ శాఖ డీఈ మల్లేశ్వర్‌రెడ్డి, మండల అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి, పాల్గొన్నారు.

వైఎస్సీపీలో పలువురి చేరిక: మండల పరిధిలోని రేకులకుంట పంచాయతీలో తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీటీసీ సభ్యులు, మాజి మండల ఉపాధ్యక్షులు గంగినాయుడు మరి కొంతమంది వైకాపా మండల కన్వీనర్ రాజా నాయుడు సమక్షంలో ఎమ్మెల్యే రఘు రామి రెడ్డి అధ్వ ర్యంలో వైకాపాలోకి పార్టీ కండువాతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రామగోవిం దారెడ్డి, ఎంపీపీ వీరనా రాయ ణరెడ్డి, సీనియర్ నాయ కులు నాగేశ్వర్‌రెడ్డి, కొండా వెంకట్రా మిరెడ్డి, జోగయ్య, వైకాపా జిల్లా కార్యదర్శి ఆలీవర్ పాల్గొన్నారు.

రాజకీయ విందులో టిడిపి నాయకులు కలయిక



విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మం డలం తిరుమాళ్లపల్లి కమ్మపల్లి చేపల మడుగు ఈశ్వరయ్య నాయుడు ఆహ్వానం మేరకు ఆదివారం తన స్వగృహం నందు విందు కార్యక్రమంలో టీడీపీ నాయ కులు ముక్కా రూపానందరెడ్డి, సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షు లు పంతగాని నరసింహ ప్రసాద్, మాలేపాటి రమణయ్య నాయుడు, చలమదుగు నాగేంద్ర, చకుమురు హరిబాబు, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, పొన్నాటి వాసుదేవరెడ్డి, గజపతిరాజు, ముక్కవారి పల్లి సర్పంచ్ ఆరవ శ్రీధర్, తెలుగు యువత రాష్ట్ర నాయకులు బొక్కసం సునీల్, సాలవ రమణ, పంతగాని నరసింహ ప్రసాద్ అనుచరగణం కస్తూరి దినేష్ నాయు డు, దళిత నాయకులు కూని చంద్రయ్య, చిగిరిపాటి శంకర య్య విందు కార్యక్రమం లో పాల్గొ న్నారు. 2024లో టిడిపి నాయకులు ఇచ్చే విందు రాజకీ య కార్యక్రమాలతో రాజకీయ సమీకరణాలు రసవత్తరంగా మారాయి.

భూ అక్రమాలపై ఎమ్మెల్యే బహిరంగ చర్చకు సిద్ధమా..!

విశాలాంధ్ర-రామాపురం : మండలము లోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారక నాథ్ రెడ్డి ఆదివారం తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి నేను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆత్మను అని చెప్పుకుంటూ అధికారు లను భయభ్రాంతులను గురిచేసి గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారులను తన చెప్పుచేతల్లో పెట్టుకొని తీవ్ర భూ అక్రమాలకు మరియు డాట్ లాండ్ భూములలో కమీషన్ పాలపడ్డ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి బహిరంగ విచారణకు సిద్ధమైతే తను సిద్ధంగా ఉన్నానని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారక నాథ్ రెడ్డి అన్నారు,ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అభివృద్ధి అనే ముసుగులో తెలుగుదేశం నాయకు లపై తిరిగి ఆరోపణ చేయడం సబబు కాదన్నారు అధికారంలో ఉన్నప్పుడు ఏ ప్రజా ప్రతిని ధైనా వచ్చిన ఆరోపణను ప్రజలకు సమా ధానం చెప్పాలన్నారు, రాయ చోటి చుట్టుపక్కల ఉన్న ప్రభు త్వ భూములను బినామీల పేర్లతో కబ్జాలు చేసి కోట్లు రూపా యలు కూడ పెట్టిన ఘనత శ్రీకాంత్ దే అని అన్నారు, కలెక్టర్ కార్యా లయానికి కేటా యించిన ప్రభుత్వ భూమిని తన సమీప బంధు వుల పేరుతో పక్క జిల్లా రిజిస్టర్ కార్యాల యంలో రిజిస్టర్ అధికారులపై ఒత్తిడి తెచ్చి రిజిస్టర్ చెప్పించిన ఘనత స్థానిక ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి చెందుతుంది అని అన్నారు. నీ భూ అక్రమాల పైన నేను బహిరం గంగా చర్చకు సిద్ధం అని అన్నారు. ఇకనుంచి శ్రీకాంత్ రెడ్డి చేసిన భూ కబ్జాలు మరియు డాట్ లాండ్ పైలు పైన కమిషన్ వ్యవ హారం రోజులు వారిగా నియోజకవర్గ ప్రజలకు తెలియజేస్తా న్నారు, ఈ కార్యక్రమములో తెలుగు దేశం పార్టీ నాయుకులు మాజీ జెడ్పీటీసీ లు నాగ సుబ్బరెడ్డి, అనుంపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, రామంజ నేయ రెడ్డి,కనపర్తి చంద్ర శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలతోనే దేశానికి పేరు ప్రఖ్యాతలు

అట్టహాసంగా ప్రారంభమైన జాతీయస్థాయి అండర్ 14 కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర -రాజంపేట: విద్యార్థినిలు చదువు తోపాటు క్రీడల్లో రాణించినప్పుడే దేశానికి పేరు ప్రఖ్యాతలు వస్తాయని ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకే పాటి అమర్నాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని ఇన్ఫాంట్ జీసస్ పాఠశాలలో జాతీయస్థాయి అండర్ 14 బాలికల కబడ్డీ పోటీలు అట్టహాసంగా ప్రారంభమ య్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మె ల్యే మరియు జిల్లా పరిషత్ చైర్మన్, ఆర్డీవో రామ కృష్ణారెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాజం పేటలో జాతీయస్థాయి అండర్ 14 బాలికల కబడ్డీ పోటీలను నిర్వహించడం అభినం దనీయమన్నారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులకు అన్ని వసతులను కల్పించాలన్నారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వివి ధ రాష్ట్రాలు నుండి వచ్చిన క్రీడా కారులను పరిచయం చేసుకున్నా రు. వారితో సరదాగా కబడ్డీ ఆడారు. ఈ పోటీలలో పశ్చిమ బెంగాల్, సీబిఎస్సీ జట్లు తలపడగా 57 పాయింట్లు తో పశ్చిమబెంగాల్ గెలుపొందింది. తర్వాత తమిళనాడు, ఒరిస్సా తలపడగా తమిళనా డు., మూడవ మ్యాచ్ పంజాబ్, ఆంధ్రప్రదేశ్ తలపడ గా 60 పాయింట్లు సాధించి పంజాబ్ గెలుపొం దింది. నాలుగవ మ్యాచ్ జమ్మూ, తెలంగాణ జట్లు తలపడి తెలంగాణ విజయం సాధిస్తే., ఐదవ మ్యాచ్లో గోవా, కెవిఎస్ లు తలపడి కే వి ఎస్ విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివా సులు రెడ్డి, ఆర్ ఐ పి ఈ భానుమూర్తి రాజు, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ వసంత, వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు శామీర్ భాష నిర్వహకులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో విసిగిపోయిన ప్రజలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైసిపి పాలన లతో ప్రజల విసిగిపోయారని రాజ్యసభ సభ్యుడ సీఎం రమేష్ నాయుడు అన్నారు. ఆదివారం నగరం లోని ఎన్జీవో కాలనీలో విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి కేవలం తన స్వలాభం కోసమే ప్రజలు ఏమైనా పట్టించు కోకుండా అవినీతి రొచ్చులో ఇరుక్కుపోయాడని పేర్కొన్నారు. 74 రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని చెప్పారు. రెండు నెలల కాలంలోనే జిల్లా సంపదను దోచుకునేందుకు జగన్ మోహన్ రెడ్డి ప్లాన్ చేస్తున్నాడని తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత విలువైన బెరైటీస్ మన మంగంపేటలో ఉన్నాయని పేర్కొన్నారు. ఇంటర్నే షనల్ మార్కెట్లో 3 నెలలకు ఒసారి ధరలు మారుతూ ఉంటాయని చెప్పారు. ఏపీఎండీసీ మార్కెట్ రేట్లను బట్టి 3 నెలలకొకసారి టెండర్ వేసి అప్పగిస్తారని తెలిపారు. రాబోయే 5 ఏళ్లకు మంగంపేట గనులను విక్రమ్ అనే వ్యక్తికి రూ.90 కోట్లకు అప్పచెప్పేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాడని పేర్కొన్నారు. దీన్ని అడ్డుకునేందుకు లీగల్ గా ఎంత వరకైనా న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. ఇసుక, మద్యం అన్ని విధాలుగా దోచుకున్నా జగన్ కు ధన దాహం తీరడం లేదని చెప్పారు. తెలంగాణలో డబ్బు వేల రూపాయలు పంచినా గెలవలేదని పేర్కొన్నారు. ఎన్ని విధాలుగా ప్రయత్నిం చినా జగన్ ఓటమి తప్పదని తెలిపారు. వైయస్ షర్మిల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఎన్నికై వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారసులు మీరా, మేమా అని, మీరేమి అభివృద్ధి చేశారని బిజెపిని ప్రశ్నిస్తోందని, రాష్ట్రంలో జరిగే అన్యాయాలను బిజెపి మొదటినుంచి ప్రతిఘటిస్తూ ఉందని చెప్పారు. రాష్ట్రంలో 22 మంది ఎంపీలలో 2,3 తప్ప ఎవరు పోటీ చేయడం లేదని పేర్కొన్నారు. మిగతావారు పార్టీ నుంచి వెళ్ళి పోతున్నారని, ఇంతకన్నా రాష్ట్రంలో వైసిపి ఓడిపో తుందని సంకేతం కావాలా అని ప్రశ్నించారు. మీరు చేసే ప్రతి నటనలు ప్రజలకు అందరికీ తెలుసన్నారు. నేనే ఒక రాజును అంటూ పరిపాలన చేస్తున్నాడని విమర్శించారు. జగన్‌ను వచ్చే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిస్తారని పేర్కొన్నారు. రాష్ట్రంలో బిల్లులన్నీ కేవలం మిథున్ రెడ్డికి, అమెరికా నుంచి వచ్చిన రాజశేఖర్ రెడ్డికి అందుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో పేమెంట్స్ మొత్తం మిథున్ రెడ్డికి, మేడ మల్లికార్జున్ రెడ్డి, అవినాష్ రెడ్డి, భారతి రెడ్డికి, ధనుంజయ రెడ్డికి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెందిన బినామీ కంపెనీకు మాత్రమే వస్తున్నాయని చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు శశి భూషణ్ రెడ్డి, బాలకృష్ణ యాదవ్, లక్ష్మీనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

సిపిఐలో చేరిన బిసి కుటుంబాలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం లోని అనంతరాజుపేట గ్రామ పంచా యతీ కేంద్రంలో నివాసం ఉన్న సంగనపల్లి రామచంద్రయ్య, సుబ్రమ ణ్యం, చెన్నూరు పీరయ్య,శీను, అయ్యాముల చిన్నవెంకటయ్య, చందన పుల హరి తదితరులు 5 బిసి కుటుం బాల వారు ఆదివారం ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చెన్నూరు బాలసుబ్ర మణ్యం అధ్వర్యంలో సిపిఐ పార్టీలో చేరారు.సిపిఐ పార్టీలో చేరిన వారికి నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య సిపిఐ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భం గా చిన్నయ్య మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) చేపడుతున్న ఉద్యమాలకు ఆకర్షితులై పార్టీలో చెరారు న్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, కష్టపడి పని చేసి స్థానిక ప్రజా సమస్యల ను అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కరించి ప్రజల నుండి సంపూర్ణ మద్దతు కూడ గట్టిన వారికి పార్టీలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలబడి పనిచేయాలన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణ కేంద్రంలోని మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1991-92 బ్యాచ్ కు చెందిన 70 మంది పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహిం చారు. ఒకే పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు అంతా 32 సంవత్సరాల తర్వాత ఒకరినొకరు కలుసుకొని ఆప్యా యంగా పలకరించుకొని యోగక్షేమాల ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో గడిపిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంతో మునిగిపో యారు. ఈ కార్యక్ర మంలో మూర్తి, శివ రామిరెడ్డి, వెంకట సుబ్బయ్య, తెలుగు పండిట్ చెంచు నాగయ్య, స్కూల్ టీచర్ ఓబులేషు ప్రతి ఒక్కరు పాల్గొని ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేశారు. అంతకుమునుపు పూర్వ విద్యార్థులు అం దరూ ఆట పాటలతో సంతోషంగా గడప డం, ఒకరికి ఒకరు కానుకలు ఇచ్చుకు న్నారు. ఉదయం 9 గంటలకు మొదలైన కార్యక్రమం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. 32 రెండేళ్ల తరువాత కలిసిన మిత్రులు విడిపోయే సమయంలో భావో ద్వేగంతో విడిపోవడం చాలా బాధను కలిగించిందని, మొత్తం మీద ఒక అద్భు తమైన కలయిక మరపురాని జ్ఞాపకాలకు మన్నూరు జిల్లా పరిషత్ హై స్కూల్ వేది కగా నిలిచిందని ఆనందం వ్యక్తం చేశారు.

రాజకీయ రంగ ప్రవేశం చేసిన జర్నలిస్టు బియ్యాల రమణ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అన్నమయ్య జిల్లాలో 127 రైల్వేకోడూరు ఏకైక ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంలో పేద, బడుగు, బలహీన వర్గాల సమస్యలు పరిష్కారం కాక వారు పడుతున్న తీవ్ర ఇబ్బందులను చూసి తన మనసు కలిసి వేయడం దృష్ట్యా సీనియర్ జర్నలిస్టు బియ్యాల రమణ నేడు రాజకీయ రంగ ప్రవేశం చేశారు. ప్రజలకు సేవ చేయాలన్న తపనతో రాజకీయాలలోకి ప్రవేశించారు. రాజకీయ రంగంలో తలపండిన రాజకీయ ఉద్దండులతో 2024 ఎన్నికలలో తలపడనున్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల లో ముఖ్యమైన సీనియర్ రాజకీయ నాయకులను కలసి వ్యూహాత్మకంగా సంపూర్ణ మద్దతు కూడగడుతున్నారు. ప్రాంతీయ పార్టీలు లేదా జాతీయ రాజకీయ పార్టీలు అవకాశం ఇస్తే పార్టీల తరపున పోటీ చేయడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. కనిపించిన వ్యక్తిని అభిమానిని రాజకీయ పార్టీల నాయకులను ఓటర్లను కలిసి ఆప్యాయంగా పలకరించి మద్దతును కూడగడుతు న్నాడు. బియ్యాల రమణ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయ దం వలన రాజకీయ పార్టీలకు పెద్ద షాక్ తగలనున్నది.

18 మంది కంటి రోగులకు ఆపరేషన్లు

విశాలాంధ్ర - రాయచోటి టౌన్: అన్నమయ్య జి ల్లా కేంద్రమైన రాయ చోటి మండల పరిధి లోని చెన్నముక్క పల్లి గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 18 మంది కంటి రోగులకు ఆపరేషన్ నిర్వహిం చారు.ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట,రైల్వే కోడూ రు,ఎర్ర వారి పాలెం,కేవీ పల్లి,కలకడ, కలికిరి, పెద్దమండెం, గుర్రం కొండ, కదిరి,ఎన్.పి కుంట, వేం పల్లి, చక్రాయపేట తదితర ప్రాంతాల నుండి వచ్చిన 40 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహిం చిన వైద్యులు అందులో అర్హులైన 18 మందికి కంటి ఆపరే షన్లు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వై.వి స్వరూప గుప్తా,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లయన్ చెన్నూరు అన్వర్ భాష, ఏపీఐఐసీ డైరెక్టర్ రాయవరం శ్రీనివాసు లు రెడ్డి,కంటి వైద్యులు మహాలక్ష్మి, భార్గవి, రాజగోపాల్ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

బైరైటీస్ భారీ కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రపంచం లో ప్రఖ్యాతి గాంచిన మంగంపేట బైరైటీస్ గనులలో జరిగిన కుంభకోణం అవినీతి అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో న్యా య విచారణ చేపట్టి అక్రమాలను వెలుగు లోకి తెచ్చి సంబం ధీకులను కఠినంగా శిక్షించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మంగంపేట పరిధిలోని బైరైటీస్ గనులను క్షేత్రస్థాయి లో పరిశీలించారు.ఉమ్మడి కడప జిల్లా మంగంపేట బైరైటీస్ గనులలో తవ్వే కొద్ది అక్రమాలు బయటపడు తున్నాయన్నారు.ఎంత దాచుకున్నా ఏమీ కాదన్నా ధీమాతో గనుల శాఖలో వైసిపి గజదొంగలు రెచ్చిపో తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంచే చేను మేసిన చందంగా బైరైటీస్ ను కొల్లగొడుతున్నారు. మంగంపేట బైరైటీస్ గనులలో వచ్చే ఆదాయాన్ని స్థానిక అభివృద్ధికి వినియోగించకుండా వైసిపి తమ జేబులోకి మళ్లిం చారని విమర్శించారు. అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రభుత్వ ఆస్తిని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలి

ఏ.పీ.ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న పొరుగు సేవల ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఏఐటియుసి అనుబంధ ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రామలింగారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం కడప నగరంలోని ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులు నిర్వహించిన సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.... విద్యుత్ సంస్థలలో గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల జీవితాలలో ఎలాంటి పురోగతి లేదని వారన్నారు. అందరికీ వెలుగులను అందించే వీరు మాత్రం చీకట్లో మగ్గుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాలక ప్రభుత్వాలు తమ స్వలాభాల కోసం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరిస్తామని చెప్పి ఓట్లను దండుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరిస్తున్నారని వారన్నారు. సుప్రీంకోర్టు కూడా ఒక సంస్థలో పర్మినెంట్ ఉద్యోగి చేస్తున్న పనిని అదే సంస్థలో అదే పనిని పొరుగు సేవలో ఉద్యోగులతో చేయిస్తున్నట్లయితే వారికి చెల్లించే వేతనాలను చెల్లించాలని అనేక తీర్పులు వచ్చినప్పటికీ ఆ తీర్పులను అమలను పాలక ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని వారు విమర్శించారు. స్పాట్ బిల్లింగ్ చేసే కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని వారందరికీ పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి, ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అదనపు కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి లు మాట్లాడుతూ విద్యుత్ రంగంలో ఉన్న సర్వీస్ రూల్స్ ప్రకారం చూసుకున్నట్లయితే ప్రతి ఉద్యోగిపై పని భారం పెరిగిపోతున్నాదని వారన్నారు. గత 20 సంవత్సరాల క్రితం ఉన్న ఉద్యోగులే ఇప్పుడు కూడా ఉన్నారని కానీ రోజు రోజుకు నూతన కనెక్షన్లు పెరిగిపోతున్నాయని అందుకు అనుగుణంగా ఉద్యోగుల సంఖ్యను కూడా పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఏ పీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఏఐటియుసి అనుబంధ సంఘాలను అన్నిటినీ ఐక్యం చేసి విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు కార్మికులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలో కార్యా చరణను చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ఈశ్వరయ్య అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, సురేష్, విశ్వనాథరెడ్డి, డి.జయకృష్ణారెడ్డి, నాగరత్నచారి, కొండారెడ్డి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులు, శ్రీధర్ రెడ్డి, గఫ్ఫార్ బాషా,బ్రహ్మానందరెడ్డి సి.శేషికుమార్, జగదీశ్వరరెడ్డి, గురుప్రసాద, సి.రవి తదితరులు నాయకత్వం వహించారు.

రాష్ట్రంలో నీతి రహిత పాలన: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: వైఎస్ జగన్మోహన్ రెడ్డి అవినీతి రహిత పాలన అందిస్తానని అధికారంలోకి వచ్చి, నీతి రహిత పాలన కొనసాగిస్తున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి విమర్శించారు. నగరం లోని 29వ డివిజన్లో ఆదివారం 100 మంది యువత టిడిపి వైపు ఆకర్షితులై కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మాధవి ఆధ్వర్యంలో ఆదివారం టిడిపిలోకి చేరగా వారికి శ్రీనివాస రెడ్డి, మాధవి టిడిపి కండువాలు వేసి, పార్టీలోకి వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అన్నింటిలో కమిషన్ బాషకు ఇవ్వాల్సిందే అన్నారు. 2014-19-24 లో డిప్యూటీ సీఎం అంజద్ బాషా సమర్పించిన ఆస్తుల లెక్కలు తేలుస్తామని హెచ్చరించారు. 10 సంవత్సరాలు రాజకీయాల్లో ఉన్నామని, 5 ఏళ్లు అధికారంలో ఉన్నప్పటికీ ఎక్కడ కమిషన్ల కక్కుర్తి పడలేదని చెప్పారు. తెలుగుదేశ హయాంలో కబ్జాలు, హత్యలు జరగలేదని, అవినీతి రహిత పాలన అంటే ఏంటో త్వరలో చూపి స్తామ న్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం రానున్న ఎన్నికల్లో టిడిపిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాధవి మాట్లాడు తూ దాడులు, ప్రతిపక్షాలపై అక్రమ కేసులతో వేధిస్తూ జగన్ తనకు తాను అర్జునునితో పోల్చుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికే జగన్ పార్టీలో ఆరుగురు ఎమ్మెల్యేలు, నలుగురు ఎంపీలు ఆయనకు గుడ్ బై చెప్పారన్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసిపి బంగాళా ఖాతంలో కలిపేందుకు రైతులు, యువత, ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. కార్యక్రమం లో నగర నాయకులు అమీర్, జిలాని భాషా, జియావుద్దీన్ పాల్గొన్నారు.

నేటి నుండి శ్రీ నల్లనమ్మతల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

మూడు రోజుల పాటు ఉత్సవాలు- 31న బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: వీరపునాయునిపల్లె మండలం కీర్తి పల్లె గ్రామంలో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ నల్లనమ్మతల్లి ఆలయ చతుర్ధ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 31వ తేదీన అఖిల భారత ఒంగోలు జాతి ఎద్దు ల బలప్రదర్శన న్యూ కేటగిరీ వృషభరాజములచే బండ లాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ రామిరెడ్డి విజయ్కుమార్రెడ్డి తెలిపారు. పోటీలలో మొదటి బహు మతిగా రూ.50వేలు, రెండవ రూ.40వేలు, మూడవ రూ.30 వేలు, నాలుగవ రూ.20వేలు, ఐదవ రూ.12వేలు, ఆరవ రూ.10వేలు, ఏడవ రూ.6వేలు, ఎనిమిదవ రూ.5వేలు, తొమ్మిదవ బహుమతిగా రూ.4వేల చొప్పున బహుమతులుగా దాతల సహకారంతో ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు. కాగా ఈ నెల 29వ తేదీన గణపతి పూజ, కుంకుమార్చ నలతో వార్షికోత్సవ కార్యక్రమాలు ప్రారంభమవు తాయన్నా రు. 30వ తేదీ అమ్మవారి గ్రామోత్సవం జరుగు తుందని చెక్కభజన, కోలాటం వంటి సాంస్కృతిక కార్యక్రమా లు కొనసాగుతాయన్నారు. అదే రోజు సాయంత్రం అగ్నిగుండం కార్యక్రమం ఉంటుందన్నారు. ఇదిలా ఉండగా శ్రీశ్రీశ్రీ నల్లనమ్మ తల్లి కొలువుదీరిన ఈ గ్రామంలో ఓ సాంప్రదాయం కొనసాగుతోంది. అన్ని సామాజి క వర్గాలకు సంబంధించిన తమ ఆడపడు చులకు ఈ సందర్భంగా ఇక్కడికి పిలిపించి అమ్మవారి పూజ అనంతరం పసుపు కుంకుమ, బట్టలు, వడిబియ్యం సాంప్రదాయంగా ఇవ్వడం ఆనవాయి తీగా వస్తోంది. 29, 30, 31వ తేదీలలో మూడు రోజుల పాటు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఉంటుం ది. ఈ కార్యక్రమాలలో కమలాపురం ఎమ్మెల్యే రవీంద్ర నాథ్రెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, చింతకొమ్మదిన్నె జడ్పీటీసీ సభ్యులు నరేన్ రామాంజులరెడ్డి, వీరపునాయునిపల్లె మండల అధ్యక్షులు కల్లూరు రఘునాథరెడ్డి, భైరవ ట్రాన్స్పోర్ట్స్ అధినేత నాగెళ్ల మహేంద్రా రెడ్డితో పాటు పాయసం పల్లె గ్రామ సర్పంచ్ సుంకిరెడ్డి చంద్రశేఖర్రెడ్డి సతీమణి సరోజినీ దేవి, ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. అమ్మవారి ఉత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. పూజాది కార్యక్రమాలకు అవసరమైన పుష్పాదులను బెంగుళూరు నుంచి ప్రత్యేకంగా తెప్పించడం విశేషం.

వస్త్ర వ్యాపారులకు సహకారం అందిస్తాం:ఎంపీ అవినాష్రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులోని వస్త్ర వ్యాపారులకు తమ వంతు సహకారం అందిస్తామని కడప ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. కార్పొరేట్ వ్యవస్థలను బహిష్కరించండి, లోకల్ వ్యాపారస్తులను ప్రోత్సహించండి అన్న నినాదంతో ప్రొద్దుటూరు వస్త్ర వ్యాపారస్తులు ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఎంపీ అవినాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వస్త్ర వ్యాపారస్తులు పడుతున్న ఇబ్బందులు గుర్తించామని, వారికి తమ వంతు సహకారం అందించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరులోని వ్యాపారస్తులకు ఎప్పటికి తమ అండదండలు ఉంటాయని వ్యాపారస్తులు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో వస్త్ర వ్యాపారుల సంఘం నాయకులు పల్లా శేషయ్య, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-రాయచోటి: ఉమ్మడి కడప జిల్లా లో ఈనెల 29న కడప నగరంలోని జయరాజ్ గార్డెన్ లో జరిగే పిసిసి చీఫ్ వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని విజయ వంతం చేయా లని అన్నమయ్య డిసిసి ధ్యక్షురాలు షేక్ అల్లా బకష్ తెలిపారు.ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడు తూ ఏపీ సి సి గా వైయస్ షర్మిల పదవి బాధ్యతలు చేపట్టి తొలిసారిగా ఉమ్మడి కడప జిల్లాలో పార్టీ కార్యకర్తల మొదటి, సమావేశానికి హాజరవుతున్న ఆమెకు అన్నమయ్య జిల్లా తరపున ఘన స్వాగతం పలకాలని ఆయన కోరారు. దివంగత నేత వైయస్ఆర్ ఆశయాలను నెరవేర్చడానికి, ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించడానికి ఏపీ కాంగ్రెస్ పార్టీ పగ్గాలను చేపట్టడం మాకెంతో ఆనందం గా ఉందని ఆయన చెప్పారు.ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నారు.

బారసాల, నామకరణ కార్యక్రమంలో సుగవాసి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆదివా రం మధ్యాహ్నం పిసిఆర్ ఫంక్షన్ హాల్లో సుండుపల్లిరోడ్ రాజులకాలనీకి చెందిన రెడ్డిచెర్ల రెడ్డయ్య, సుబ్బలక్ష్మి, వద్దూరి మల్లికార్జున రెడ్డమ్మ మనవళ్లు, వద్దూరి మోహన్ కుమార్ లక్ష్మీదేవికుమారుల బారసాల, నామకరణం కార్యక్రమానికి టిటిడి పాలక మండలి మాజీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై పిల్లలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆర్టీపీపీలో గడపగడపకు మన ప్రభుత్వం

సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఇక్కడికి సమీపంలోని రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో (ఆర్టీపీపీ) ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం పేరిట స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి ప్రతి గడప వద్దకు వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీయడంతో పాటు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులకు ఘనస్వాగతం లభించింది. పలువు రు పలు వ్యక్తిగత సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తేగా వాటి పరిష్కారానికి ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. వీరికి పార్టీ శ్రేణులు దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

పందిళ్ళ పల్లె గ్రామంలో ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - కమలాపురం : మండలంలోని పందిళ్ళ పల్లె గ్రామంలో స్థానిక నాయకులు వైఎస్ ఆర్సిపి. ఎలక్షన్ ప్రచారంలో నిర్వహించారు. ఆ గ్రామంలోని ప్రతి ఇల్లుకు వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి ,సంక్షేమ పథకాల గురించి వివరించి రాబోవు ఎలక్షన్స్ లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి భారీ మెగారిటీతో గెలిపించాలని మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి జేసీఎస్ మండల కన్వీనర్ సుమిత్ర రాజశేఖర్ రెడ్డి వ్యవసాయ సలహాదారుడు ప్రసాద్ రెడ్డి ఉప మండల అధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి సంఘం అధ్యక్షుడు గంగవరం రామసుబ్బారెడ్డిలు గ్రామ ప్రజలు కోరారు. అంతకుముందే వైసిపి నాయకులు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలు ఆంధ్రప్రదేశ్లో అమలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని సంక్షేమ పథకాలు ప్రజలకు ప్రతి ఇంటికి పంచిపెట్టారన్నారుఈ కార్యక్రమంలో ఓబుల్ రెడ్డి సుదర్శన్ రెడ్డి శివ కుమార్ రెడ్డి రఘునాథ రెడ్డి సాంబశివరెడ్డి జిల్లాని భాష కమల్ భాష రామకృష్ణారెడ్డి దాసరి సురేష్ విజయేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-రామాపురం: కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం కొత్త రోడ్డు నారాయణపురం పోలీస్ చెక్పోస్ట్ వద్ద ఆదివారం సాయంత్రం వాహనాలను తనిఖీ చేస్తూ వాహన డ్రైవర్లు మందు తాగి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని లక్కిరెడ్డిపల్లి సీఐ గంగాధర్ బాబు. రామాపురం ఎస్ఐ బివిఎల్ ప్రసాద్ రెడ్డిలు అన్నారు. వాహనాల తనిఖీల్లో డ్రైవర్ లైసెన్సు .వాహనాల పర్మిట్లు తనిఖీ చేశారు. వాహనాలలో మద్యం రవాణా చేస్తున్నారా దానిపై నిఘ తో తనిఖీలు చేశారు. డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారా దానిపై ఆరా తీశారు. వాహనాలు నడిపేటప్పుడు డ్రైవర్లు మందు సేవించరాదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్లో స్పందన కార్యక్రమం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈ నెల 29న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి "జగనన్నకు చెబుదాం - స్పందన" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. అధికారులతో సహా స్పందనలో పాల్గొనే ప్రతి ఒక్కరూ కోవిడ్ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రైతుల పరిహారానికై ఉద్యమం !

కర్షకుల పక్షాన పోరుబాట- నేడు 'భూపేష్' పాదయాత్ర, బహిరంగ సభ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు అసెం బ్లీ నియోజకవర్గ పరిధిలోని రాజోలి ప్రాజెక్టు భూ నిర్వాసితుల సమస్యల సాధనకై బాధితుల గుండెచప్పు డు విని వారికి భరోసా ఇచ్చేందుకు తెదేపా నియోజ కవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రాజోలి ప్రాజెక్టుకు భూములు కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ భూపేష్‌రెడ్డి నేడు పాదయాత్ర చేయనున్నారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుండి పాద యాత్ర పెద్దముడియం నుండి ప్రారంభమై పాలూరు, చిన్నముడియం, గరిశలూరు మీదుగా నెమళ్లదిన్నె చేరు కుంటుంది. ఇక్కడ సాయంత్రం 5 గంటలకు భారీ బహిరంగ సభ జరుగనుంది. రాజోలి ప్రాజెక్టు కింద సుమారు 2600 మంది రైతులు 2990 ఎకరాల భూమిని కోల్పోను న్నారు. ఇందులో నియోజక వర్గానికి సంబంధించి పెద్దము డియం, పాలూరు, చిన్నముడి యం, గరిశలూరు, నెమళ్ల దిన్నె గ్రామాల భూములు ఉన్నాయి. ఇటీవల ఆయా గ్రామాల రైతులను భూపేష్ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడి వద్దకు తీసుకు వెళ్లిన సంగతి తెలిసిందే. తాము అధికా రంలోకి రాగానే బాధిత రైతులకు ఎకరాకు రూ.16 నుండి రూ.18లక్షల వరకు నష్టపరిహారం తప్పక చెల్లిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చి ఉన్నారు. ఈ నేపథ్యంలో భూపేష్ రైతుల పక్షాన ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో భాగంగా పాద యాత్రకు శ్రీకారం చుట్టారు. గత ఏడాది డిసెంబర్ 13వ తేదీన గండికోట ముంపు బాధితుల సమస్యలపై భూపేష్ పాదయాత్ర నిర్వహించి న సంగతి విదితమే. కాగా సోమవారం నాటి పాదయా త్ర విజయ వంతానికి అవసరమైన ఏర్పాట్లలో టీడీపీ శ్రేణులు నిమగ్నమ య్యారు. ఇందుకు సంబం ధించిన పనులు చకచకా కొనసాగుతున్నాయి. నియోజ కవర్గం నుండి టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు.

సీఎం జిల్లా నుంచే టిడిపి విజయ ఢంకా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లా నుంచే రానున్న ఎన్నికల్లో టిడిపి విజయ ఢంకా మ్రోగిస్తుందని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ద్వారకా నగర్ లోని ఆయన నివాసంలో మాజీ శాసన సభ్యులు వీరశివారెడ్డితో కలిసి ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో ఒక ప్రత్యేక గుర్తిం పు కలిగిన వీర శివారెడ్డి టిడిపిలోకి రావడం పార్టీ విజ యానికి శుభ పరిణామం అన్నారు. వీరశివారెడ్డి మాట్లా డుతూ తన 50 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎంతో మంది ముఖ్యమంత్రిలను తాను దగ్గర నుంచి చూశా నని, జగన్ లాంటి ముఖ్యమంత్రిని చూడలేదన్నారు. వై ఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన పోల్చుకుంటే, ఆయన బిడ్డగా జగన్ కు తండ్రి పాలన తీరులో ఒక్క శాతం కూడా లేదన్నారు. అభివృద్ధిలో రాష్ట్రం 30 ఏళ్ళు వెనుకకు వెళ్ళిందని తెలి పారు. సొంత చెల్లికి అన్యాయం చేసిన జగన్ కు ఆ ఉసురు తగలక మానదన్నారు. షర్మిల దెబ్బకు జగన్ తాడే పల్లి ప్యాలెస్ లో దుప్పటి కప్పుకుని వణుకుతున్నాడని చమత్కరించారు. కలకత్తా కాళీ షర్మిల అని, రాజకీ యంగా జగన్ ను సర్వనాశనం చేయడం ఖాయమన్నా రు. మైన్, వైన్, మినరల్స్ తో రాష్ట్రాన్ని దోచుకున్నారని, జే బ్రాండ్ వైన్ తెచ్చి 30 రోజుల్లో మద్యం రాయుళ్లను హరి అనిపిస్తున్నారని మండిపడ్డారు. జగన్ దుష్ట, రాక్షస పాలనకు అంతం తప్పదన్నారు. కడప అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాధవి గెలుపు ఖాయమని, టిడిపి జెండా ఎగురు తుందని ఆయన జోష్యం చెప్పారు. ఎలాంటి పదవులు ఆశించి పార్టీలో చేరలేదని స్పష్టం చేశారు. టిడిపి అభ్యర్థులకు గెలుపు కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇంచా ర్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి వీర శివారెడ్డి పార్టీలోకి రావడం రోగికి బూస్ట్ ఇచ్చినంత బలమని తెలిపారు. వైసిపి నుంచి ఎంతోమంది టీడీపీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. సీఎం జగన్ కు ఊహించని రీతిలో ఎదురు దెబ్బ తగలడం ఖాయమని హెచ్చరించారు.

పప్పుశనగపై చిగురిస్తున్న ఆశలు

విశాలాంధ్ర-పులివెందుల: ప్రస్తుత సమయంలో రైతులు బుడ్డశనగపైనే ఆశలు నింపుకున్నారు. యేటా పప్పుశనగ సాగుచేయడం రైతులకు పరిపాటి. ఈ క్రమంలో కాసిన్ని చినుకులు రావడంతో రైతులు పప్పు శనగపై దృష్టి సారిం చారు. ఇది వరకు వర్షా ధారంపై ఆధాపడి సాగు రైతులు ఇప్పుడు కృష్ణాజలాలు అందుబాటులో ఉండ టంతో సాగుచేశారు. గత ఏడాది అక్టోబరు, నవంబరు నెలలో కురవాల్సిన వర్షా లు మటుమాయ మయ్యాయి. దీంతో సాగు విస్తీర్ణం గణ నీయంగా తగ్గింది. ఆ తర్వాత వర్షాభావ పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాలు వెంటాడటంతో శనగ రైతులు మరింత కుండిపోయారు. గత ఐదారేళ్లుగా శనగ రైతుకు ఇదే పరిస్థితి ఎదురవుతోంది. నీటి వనరులు ఉన్న రైతులు ఆశలు చంపుకోలేక శనగ పంట వేశారు. ప్రస్తుతం సగానికి సగం విస్తీర్ణం తగ్గిందని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం శనగపంట దిగుబడి దశలో ఉంది. సాధారణంగా సంక్రాంతికి దిగుబడి ఇళ్ల చేరాల్సి ఉంది. అయితే పరిస్థితులు అనుకూలించక పోవడంతో ఈ దఫా కాస్త ఆలస్యంగా రైతులు శనగ పంట సాగు చేశారు. ఎక్కువ భాగం చలికాలంలో కురిసే మంచుకు కూడా శనగ పంట పండు తుందని రైతులు చెబుతున్నారు. ఈ దఫా మంచు ప్రభావం కూడా ఎక్కువగానే ఉందని రైతులు వెల్లడించా రు. బాగా కాపు వస్తే ఎక రాకు 7 లేదా 10క్వింటాళ్ల శనగలు తయారవుతాయని రైతులు తెలిపారు. గత ఏడాది క్వింటా ధర రూ.4800ల నుంచి రూ.5వేల దాకా పలికింది. ఈ దఫా కాస్త ధర కూడా ఆశాజనకంగా ఉన్నట్లు రైతులు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో శనగల ధర క్వింటా రూ.5200ల నుంచి రూ.6వేల వరకు పలుకుతోంది. ఈ లెక్కన లెక్కిస్తే గుడ్డి కంటే మెల్ల మేలు అన్న చందంగా ఉంది. అయితే జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శనగల కొనుగోళ్ల కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో రైతులకు కాస్త ఊరట కలుగుతోంది. ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి శనగ పంట వేశారు. ప్రస్తుత ధర కంటే మరింత ఎక్కువగా గిట్టుబాటు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఆ దిశగా శనగలకు ధర గిట్టుబాటు కల్పించడంతో పాటు వివిధ పంటల వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతులకు ముమ్ముందు సాగు చేయనున్న సువ్వులు, పత్తి తదితర పంటలకు ప్రత్యామ్నాయ వసులు కల్పించాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయపార్టీలు, అధికారులు చొరవ చూపాల్సిందిగా రైతులు కోరుతున్నారు.

వైద్య శిబిరానికి విశిష్ట స్పందన

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక సీఎస్ఐ టౌన్ చర్చి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి విశిష్ట స్పందన లభించింది. కడప నగరానికి చెందిన డయాబెటిక్ స్పెషాలిటీ కేర్ సెంటర్ ఆయా సంబంధిత వైద్యుడు మోహన్ వైద్య పరీక్షలు నిర్వహించారు సుమారు 200 పైగా రోగులు పట్టించి సరైన మందు బిల్లలను పంపిణీ చేశారు. అంతకుముందే ఆ చర్చి ఫాదర్ రెవరెండ్ భారత్ హెరాల్డ్ బాబు ప్రత్యేక ప్రార్థనలతో మెడికల్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా శ్రీహరి

విశాలాంధ్ర-గాలివీడు: వైస్సార్సీపీ ఎస్సీ సెల్ విభాగంలో అన్నమయ్య జిల్లా కార్యదర్శిగా శ్రీహరిని నియమించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26 వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా ఎస్సీ విభాగంలో వివిధ హోదాల్లో పలువురిని నియమించగా మండల కేంద్రంలోని గాలివీడు పట్టణానికి చెందిన వందాడి శ్రీహరిని కార్యదర్శిగా నియమించారన్నారు. తన నియామకానికి సహకరించిన వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి,ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు.

గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ప్రారంభం

విశాలాంధ్ర - సుండుపల్లి : మండలంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల నూతన పాఠశాలను రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జున్ రెడ్డి ప్రారంభించారు. ఆదివారం రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జున్ రెడ్డి మండల కేంద్రానికి సమీపంలోని పుల్లారెడ్డిగారిపల్లి సమీపంలో 24 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల నూతన భావన ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసి నూతన భవనం రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులతో అధికారులతో మండల ప్రజాప్రతినిధులతో భవన నిర్మాణం పై చర్చ చర్చించారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి, మంత్రి శివారెడ్డి, మండల జడ్పిటిసి, ఇస్మాయిల్ ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సిపి మండలం సీనియర్ నాయకులు మైనార్టీ నాయకులు, ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల జిల్లాస్థాయి అధికారులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లె జిల్లా ప్రకటనపై చంద్రబాబుకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-మదనపల్లి : తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మదనపల్లె కేంద్రంగా మదనపల్లె, తంబళ్లపల్లి, పుంగనూరు, పీలేరు నియోజకవర్గాలతో కలిపి మదనపల్లె జిల్లా ఏర్పాటు చేస్తామని నిన్న పీలేరులో జరిగిన సభలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ, మదనపల్లె ప్రజల తరపున చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు, మదనపల్లె జిల్లా సాధన సమితి కన్వీనర్ పిటియం శివప్రసాద్ తెలియజేశారు. మదనపల్లెలో జరిగిన మినీ మహానాడులో చంద్రబాబు నాయుడు, యువగళం పాదయాత్రలో నారా లోకేష్ మదనపల్లె కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేస్తామని ప్రకటించడం జరిగింది. తాజాగా పీలేరు సభలో చంద్రబాబు మరోసారి మదనపల్లె కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేస్తామని ప్రకటించి మదనపల్లె ప్రజల మనోభావాల్ని గౌరవించారన్నారు.

వైయస్సార్ ఆశయం కోసం కలిసి పోరాడుదాం

విశాలాంధ్ర-మదనపల్లి: వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం కలిసి పోరాడడానికి ప్రజలు కలిసి రావాలని మదనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం పాలెం పంచాయితీలో మాజీ ఎంపీటీసీ అమర్నాథరెడ్డి సీనియర్ నాయకులు భయ్యారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ బలహీ నపడిన మాట వాస్తవమే అన్నారు. అయితే రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి సోమశేఖర్ నారాయణ,మహమ్మదల్లి,శరత్,కుమార్ పాల్గొన్నారు

వెలుగులో వృద్ధులకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర-మదనపల్లి : అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థ నందు మదనపల్లె 2వ పట్టణ పోలీస్ స్టేషన్ రైటర్ రామ్మూర్తి వృద్ధులకు మరియు వెలుగు సిబ్బందికి ప్రత్యేక కౌన్సెలింగ్ ఇచ్చారు. మొదటగా మదనపల్లె 2వ పట్టణ పోలీస్ స్టేషన్ రైటర్ రామ్మూర్తి వెలుగు చిన్నారులను, వృద్దులకు కథలతో చమత్కారంతో అందరిని నవ్వించి అలరించారు. తన కవిత్వంతో పేగు బంధం గురించి మరియు మాతృత్వం గురించి వివరించారు. సమయం ఎప్పుడు కలసి వచ్చిన వెలుగు సంస్థకి విచ్చేసి తన వంతు బాధ్యతను నిర్వహిస్తానని తెలిపారు. వృద్ధులను ప్రోత్సహించగా రమణమ్మ మరియు ఆదిలక్ష్మమ్మ జానపద గీతాలను ఆలపించి అందరిని అలరించారు. అనంతరం రామ్మూర్తి ని వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి మరియు వెలుగు సిబ్బంది అందరూ కలసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె 2వ పట్టణ పోలీస్ స్టేషన్ రైటర్ రామ్మూర్తి, వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి, వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి, వెలుగు ప్రిసిపల్ లీనాకుమారి, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాజంపేట పార్లమెంట్ కన్వీనర్‌గా రఘురామిరెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: -:రాజంపేట పార్లమెంట్ కన్వీనర్ గా బిజెపి సీనియర్ నాయకులు పాపిరెడ్డి గారి రఘు రామిరెడ్డి,అలియాస్ తిమ్మాపురం రఘున్న నియమితులయ్యారు.

కంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ ఆదేశాలమేరకు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పిలుపు మేరకు రాఘురామిరెడ్డికి అదేశాలిచ్చారు.ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీకు నేను అందించిన సేవలకు గుర్తింపుగా నామీద నమ్మకం,భారోసా, బాధ్యతతో పదవి ఇవ్వడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆయన విద్యార్థి దశ స్కూల్ పీపుల్ లీడర్‌గా ఉన్నప్పటి నుండి రాజకీయ అనుభవం, పలు పార్టీల్లో పనిచేసినట్లు తెలిపారు.రాజంపేట పార్లమెంట్ పరిధిలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ పార్టీ బలోపేతానికి నాయకులు,కార్యకర్తలతో కలిసి పార్టీగెలుపుకు సర్వసహకారాలు అందిస్తూ అన్నివిధాలుగా కృషి చేస్తానని అన్నారు. 2019ఎన్నికల ముందు బీజేపీ తీర్థం పుచ్చుకున్న రఘురామిరెడ్డి రాష్ట్ర కార్యదర్శి, నెల్లూరు, చిత్తూరు జిల్లాల ఇంచార్జ్ గా పనిచేసిన అనుభవం ఉంది.రాజకీయ ప్రముఖ నాయకుడిగా పేరు పొందిన తిమ్మాపురం రఘునాథ రెడ్డికు పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

ఆశా కార్యకర్తల సమస్యలను విస్మరిస్తున్న ప్రభుత్వాలు

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లి : అనేక సంవత్సరాలుగా అశా కార్యకర్తల దగ్గర పనులు చేయిస్తూ వారి సమస్యలు, సంక్షేమం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విస్మరిస్తున్నారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ విమర్శించారు.ఆదివారం స్థానిక ఎస్టీయు కార్యాలయంలో ఆశా కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ గర్భవతులకు బాలింతలకు ప్రజలకు అనేక వైద్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయకుండా వారి శ్రమను దోచుకుంటున్నారని ఆరోపించారు. అంగన్వాడీ, మున్సిపల్, సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో చొరవ చూపుతున్న రాష్ట్ర ప్రభుత్వం అశా కార్యకర్తల సమస్యలు పట్ల, వారి సంక్షేమం పూర్తిగా విస్మరిస్తున్నారని అన్నారు. నాలుగైదు వేల పాపులేషన్ ఉన్న ప్రాంతాల్లో ఒకే ఆశా దగ్గరే పని చేయిస్తున్నారని, ఎక్కువ పాపులేషన్ ఎక్కువగా ఉన్న ప్రాంతంలో అదనంగా ఆశాలను నియమించి, పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలకు ఇచ్చిన సెల్ ఫోన్లు ఏమాత్రం వర్క్ చేయలేదని వాటిని మూలన పడేసి సొంత సెల్ ఫోన్లతో అప్లోడ్ చేస్తూ, సర్వేలు చేస్తున్నారని, పనిచేయని సెల్ ఫోన్ల స్థానంలో నూతన నాణ్యమైన సెల్ ఫోన్లు ఆశాలకు ఇవ్వాలని కోరారు.ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంపుదల చేయాలని, చట్టబద్ధంగా లీవులు సౌకర్యం అందుకు అనుగుణంగా జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ధనలక్ష్మి, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, కుమారి, కల్పన, రేఖా,విమల రుక్మిణీ తదితరులు పాల్గొన్నారు

పీలేరులో టీడీపీ జెండా ఎగరాలి: నల్లారి కిషోర్

విశాలాంధ్ర-పీలేరు: పీలేరులో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు పీలేరు నియోజక వర్గంలోని అన్ని మండలాల నుండి వివిద నియోజకవర్గాల నుండి వేలాది మంది తరలివచ్చి, కనివిని ఎరుగని రీతిలో పీలేరు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి బహిరంగ సభను విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ, మరియు జనసేన పార్టీ కుటుంబ సభ్యులకు ప్రతీ ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఇదే జోష్ తో జరగనున్న ఎన్నికలలో పీలేరు నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగురావేయాలని పీలేరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రజలను కోరారు.

కోర్టు నిర్ణయాన్ని అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి:సిపిఐ

విశాలాంధ్ర-పీలేరు: -కోర్టు పరిధిలో ఉన్నటువంటి భూమి లో ప్రభుత్వం నుండి ఎటువంటి ఉత్తర్వులు లేకున్నా అతిక్రమించి జెసిబి లతో చదును చేస్తున్న పట్టించుకోని రెవెన్యూ అధికారుల తీరుపై బాధితులు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్‌ని సంప్రదించగా ఆయన స్థలం పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ఈ మఠంపల్లి గ్రామపంచాయతీ సర్వే నెంబర్లలో 87/1,87/2 ,84 మొదటి రెండు నెంబర్లకు పీలేరు సివిల్ కోర్టులో కేసు నడుస్తూన్న రెండవ నెంబర్ 84 సంబంధించి రాయచోటి ఆర్డీవో కోర్టులో కేసు నడుస్తున్న కూడా ఏమాత్రం లెక్కచేయకుండా జుబేర్ అహ్మద్ కు కోర్టు ఏ టువంటి అనుమతులు ఇవ్వనప్పటికీ దౌర్జన్యంగా కె.వి పల్లి మండలం, మఠంపల్లి గ్రామపంచాయతీ, కలికిరి వాండ్లపల్లి సంబంధించినటువంటి చిరంజీవి అమ్మ, హరి, భూమిలో జెసిబి లతో చదును చేయడాని వారు ఆక్షేపించారు ఆ క్రమంలో కోర్టు గాని ప్రభుత్వం నుండి ఉత్తరాలు వచ్చింటే చూపించి చదును చేసుకో అని జుబేర్ అహ్మద్ అనుచరులకు చెప్పగా అతని వద్ద ఎటువంటి సమాధానం లేనప్పటికీ వీళ్ళ పైనే దౌర్జన్యం చేసే పరిస్థితి వచ్చింది అయినప్పటికీ రెవెన్యూ అధికారుల తీరులో ఎలాంటి చలనం లేకపోవడం శోచనీయమన్నారు గతంలో కూడా కోర్టు పరిధిలో ఉన్నటువంటి విషయాల్లో తాహసిల్దారు జోక్యం చేసుకుని ఆయనకు నచ్చిన వారికి అనుకూలంగా చేసినటువంటి పరిస్థితి మీద సిపిఐ గా మేము గతంలో స్పందించినటువంటి పరిస్థితి ఉందన్నారు. ఇక్కడ వైసిపి వార్డు నెంబర్ అయినా చిరంజీవి అమ్మకు కూడా న్యాయం జరగకపోవడం చూస్తుంటే డబ్బిస్తే ఏమైనా జరిగిపోతుందని ఇదొక ఉదాహరణ అన్నారు ఇకనైనా ప్రభుత్వ ఉన్నత అధికారులు స్పందించి ఆ సర్వే నంబర్లు సంబంధించిన భూమి కోర్టు పరిధిలో ఉన్నందున గౌరవ కోర్టు నుండి నుండి ఉత్తర్వులు వచ్చినంత వరకు పొలంలో ఎటువంటి కార్యక్రమాలు జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు.

నేటితో ముగియనున్న ఇంటర్ తత్కాల్ స్కీమ్

విశాలాంధ్ర-పీలేరు :-ఇంటర్మీడియేట్ బోర్డు కార్యదర్శి ఆదేశాల మేరకు ఇంటర్మీడియేట్ పబ్లిక్ ఎగ్జామ్ 2024 పరీక్ష ఫీజ్ తత్కాల్ స్కీమ్ నేటితో ముగియనున్నదని అన్నమయ్య జిల్లా ఇంటర్మీడియేట్ డిఐఈఓ కృష్ణయ్య తెలిపారని పీలేరుకు చెందిన అన్నమయ్య జిల్లా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘ అధ్యక్షులు నాగసురేష్ తెలిపారు. అపరాధ రుసుం 3000 తో పరీక్ష ఫీజు కట్టవచ్చునని ఆయా కళాశాలలో సాయంత్రం 5గంటలకు వరకు కట్ట వచ్చునని తెలిపారు. ప్రిన్సిపాళ్లు తమ,తమ కళాశాల ల్లో ఉండి విద్యార్థుల ఫీజులు కట్టించుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని పరీక్ష రుసుం కట్టని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ముస్లిం మైనార్టీల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

విశాలాంధ్ర-పీలేరు: తెలుగుదేశంపార్టీ. అధికారం లోకి రాగానే పేష్ మామ్,మౌజన్ లకు వేతనాలు పెంచాలని,తెలుగుదేశం పార్టీ డా:జి ఇందాదుల్లా టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతో కలిసి వినతిపత్రం అందజేశారు. పీలేరులో27న జరిగిన రా కదలిరా బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన చంద్రబాబుకుఆయన ఘనంగా సన్మానించారు. అనంతరం ముస్లిం, మైన్నార్టీల పలు సమస్యలను వివరించారుఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో పేష్ మామ్,మౌజన్ లకు వేతనాలు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందని అన్నారు.అదేవిధంగా ముస్లిం మైనారిటీల అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని 2009లో చంద్రబాబు కు వినతి పత్రం సమర్పించానని ఇందాదుల్లా తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో నిత్యావసర వస్తువుల ధరలు మండుతున్నాయని చాలీచాలని వేతనాలతో పూటగడవడం కష్టం గా మారిందని నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించి,ముస్లిం,మైనార్టీ పిల్లల అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక కార్పోరేషన్ లు ఏర్పాటు చేసి విద్య, వైద్యం అందించాలని అన్నారు.పేష్ మామ్ లకు ఇస్తున్న 10వేలు వేతనం15,వేలు మౌజన్లకు ఇస్తున్న 5 వేలు 10వేలకు పెంచాలని కోరారు.

జాతీయ సేవారత్న పురస్కారాలు అందుకున్న జిల్లా వాసులు

విశాలాంధ్ర-పీలేరు:- ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులు తొమ్మిదిమంది జాతీయ స్థాయి నంది, సేవా రత్న పురస్కారాలు అందుకున్నారు. శనివారం హైదరాబాదు రవీంద్ర భారతిలో అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ 4వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ పురస్కార ప్రధానోత్సవంలో రేణిగుంటకు చెందిన ఎంఏ జబ్బార్ ట్రస్ట్ నిర్వాహకులు, సామాజిక, ధార్మిక, కళారంగ సేవకులు, ప్రోత్సాహకులు డాక్టర్ షేక్ ఫరీద్ బాబా, హసీనాబాను జాతీయ సేవా రత్న పురస్కారం, పీలేరుకు చెందిన అంతర్జాతీయ బహుభాషా నాటక రంగ కళాకారుడు ఖాదర్ బాష షేక్, జర్నలిజం, మాస్ కమ్యూనికేటర్, ఫైన్ ఆర్ట్స్ కమ్యూనికేటర్ డాక్టర్ తుంగ యోగేష్ బాబు, లైట్ మ్యూజిక్, జానపద గాయని, మోటివేటర్ గండికోట ప్రమీల, శ్రీ నటరాజ కూచిపూడి కళామందిరం నిర్వాహకురాలు, ప్రముఖ నృత్య కళాకారిణి హరితా నగేష్,

పుంగనూరుకు చెందిన ప్రముఖ గాయని, రచయిత్రి, యాంకర్ ఎస్. స్రవంతి, ఉపాధ్యాయుని, రచయిత్రి కె. గాయత్రి దేవి, గాయకులు ఎం. నారాయణస్వామి నంది పురస్కారాలను అందుకున్నారు. కార్యక్రమానికి ప్రముఖ సీనియర్ సినీ నటి పూర్ణిమ రత్నం, సినిమా నిర్మాతలు రామ సత్యనారాయణ, టీవీ షో ప్రొడ్యూసర్ కపిల్ దేవ్, ప్రముఖ జ్యోతిష్య పండితులు దైవజ్ఞ శర్మ, రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు లక్ష్మీ సామ్రాజ్యం, అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్. సరోజనమ్మ, నిర్మాత గుర్రపు విజయ్ కుమార్ చేతుల మీదుగా ఈ పురస్కారాలు ప్రధానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా నాటక, సంగీత, నృత్య, పలు సేవా రంగాలకు చెందిన 60 మందికి నంది, జాతీయ సేవా రత్న పురస్కారాలను నిర్వాహకులు ప్రధానం చేశారు.

దైవచింతనతోనే మనిషి మనుగడ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మనిషి మనుగడ దైవచింతన, ఆధ్యాత్మిక చింతన, నీతి వాక్యములు భగవంతుని స్మరించుకోవడం సత్ప్రవర్తనతో మనిషి మెలిగితే మనిషి మనుగడ బాగుంటుందని జామియా నూరుల్లా ట్రస్టు అధినేత ఖ్వారీ అబ్దుల్ సుబాన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన ఒంటిమిట్ట లోని మలకాట్‌పల్లె క్రాస్ వద్ద నూరాబాద్‌లోని మదరసాలో ఇస్తిమా (దైవ చింతన) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఉర్దూను తెలుగులో తర్జమా చేసే వక్తలు, మతపెద్దలు, శ్రోతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వీరు శనివారం నుంచే సుదూర ప్రాంతాల నుంచి వచ్చి అక్కడే ఉండి మతపెద్దలు బోధించే దైవమార్గాలను సత్ప్రవర్తన గురించి మనిషి ఎలా జీవించాలి మనిషి పుట్టుక ఎందుకు మనిషి ఏమి చేయాలి వంటి విషయాలపై వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ముస్లిం మైనార్టీ సోదరులు, దూదేకుల కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంతేకాకుండా ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి శనివారం అయితేనేమి ఆదివారం ఉదయం, మధ్యాహ్నం వచ్చిన ప్రతి ఒక్క ముస్లిం సోదరునికి అన్ని సదుపాయాలు ఖ్వారీ అబ్దుల్ సుబాన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఖ్వారీ అబ్దుల్‌సుబాన్ మాట్లాడుతూ ఇలాటి ఇస్తిమాలు జరగడం వలన మనిషికి మేధోశక్తి పెరుగుతుందని మంచిమాటలు వినడం వలన వారు సన్మార్గంలో దైవమార్గంలో ధర్మమార్గంలో నడుచుకుంటాడని అప్పుడే అతనికి దేవుడు స్వర్గానికి దారి ఇస్తాడని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు దైవమార్గంలో నడుచుకొని ఎవరికీ హాని చేయకుండా ఎవరు మనసు నొప్పించకుండా మనిషి జీవిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో షఫీ, అబ్దుల్లా, జాఫర్, మౌలా, సుకుర్మియా, మతపెద్దలు, వక్తలు, మౌజన్‌లు, ఇమామ్‌లు, ముస్లిం మైనార్టీ, దూదేకుల సోదరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళ లక్షాధికారి చేయాలని జగన్ ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎస్.బి. అంజాద్ బాషా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మహిళా పక్షపాతిగా విశ్వసనీయత తో అన్ని సంక్షేమ పథకాలను మహిళలకు అందించడం జరుగుతోందని... తద్వారా రాష్ట్రంలో మహిళాభివృద్ధి ఈ ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజాద్ బాషా పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బళ్లారి రోడ్డు అయేషా స్కూల్ వెనుక ఉన్న ఖాళీ ఉన్నా మైదానం నందు నగరపాలక సంస్థ, మెప్మా వారి ఆధ్వర్యంలో 4వ విడత వైయస్సార్ ఆసరా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి యస్ బి అంజాద్ బాషా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మహిళా పక్షపాతిగా విశ్వసనీయత తో అన్ని సంక్షేమ పథకాలను మహిళలకు అందించడం జరుగు తోందని... తద్వారా రాష్ట్రంలో మహిళాభివృద్ధి ఈ ప్రభుత్వం ద్వారానే సాధ్యమవు తుందని కడప నగర పట్టణ లోని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు ప్రాంతాలకు సంబంధించి వై.యస్.ఆర్ ఆసరా కార్యక్రమాన్ని మూడవ సంవత్సరం కూడా మీ చల్లని ఆశీస్సులతో ఈ రోజు పొదుపు సంఘాల ఖాతాలలో 35,525 మంది లబ్ధిదారులకు రూ.32.81కోట్ల జమ చేయడం జరుగుతున్నందుకు నేను ఎంతగానో సంతోషిస్తూ అక్క చెల్లెమ్మలందరికి హృదయపూర్వక అభినందనలు తెలుపుకొనుచున్నానని అన్నారు. కడప నగరానికి సంబంధించి సంవత్సరానికి రూ. 33 కోట్లు అందించడం జరిగిందని, ఈ 4వ విడతలో కూడా రూ.33 కోట్లు రుణాలు అందిస్తున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళల ఆర్థిక ఇబ్బందులను ఎన్నికల ముందు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 3,648 కిలోమీటర్ల పాదయాత్ర" లో తన కళ్లారా చూసి, చలించి ఎన్నికల రోజు వరకు అక్కచెల్లెమ్మలకు ఉన్న పొదుపు సంఘాల బ్యాంకు ఋణాల మొత్తం సొమ్మును ఎస్. ఎల్.బి. సి. వారి తుది జాబితా ప్రకారం 7.98 లక్షల మహిళా సంఘాలలోని 78.94 లక్షల అక్క చెల్లెమ్మలకు ఉన్న అప్పు నిల్వ రూ. 25, 571 కోట్లను 4 దసాలుగా నేరుగా పొదుపు సంఘాల ఖాతాల ద్వారా అందిస్తానని నిర్ణయం తీసుకొని, దీనిని మన ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "నవరత్నాలు" లో చేర్చడం జరిగిందని తెలిపారు. జగనన్న పాలనలో రాజన్న రాజ్యం చూడాలన్న మీ కోరికను నెరవేర్చే దిశగా ప్రతి అడుగు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వేయడం జరుగుతోందని చెప్పారు. మీ అందరి ఆశీస్సులు ఉంటాయన్న ధైర్యంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. 21వ శతాబ్దపు ఆధునిక భారతీయ మహిళ, సాధికారతతో ఆంధ్రప్రదేశ్ లోనే ఆవిర్భవించేందుకు అన్ని చర్యలూ తీసుకుంటూ మహిళా పక్షపాత ప్రభుత్వంగా, అక్కచెల్లెమ్మల జీవితాల్లో ఆర్థిక, సామాజిక, రాజకీయ చైతన్యానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఎల్లప్పుడూ మీ అండదండలు ఉండాలని... మీకు మీ కుటుంబ సభ్యులందరికీ దేవుని చల్లని ఆశీస్సులు ఎల్లప్పుడూ లభించాలని నిండు మనస్సుతో కోరుకుంటున్నాని అన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఇబ్రహీం మియా, కార్పొరేటర్లు షేక్ మహమ్మద్ షఫీ, చెన్నయ్య, ఆర్రీఫుల్ల, అజమతుళ్ళ, జఫ్రూళ్ల, చెక్రైట్ గౌస్, అలీ అక్బర్, షంషేర్, బసవరాజు, కమల్ బాషా, రాజశేఖర్ రెడ్డి, వైకాపా నాయకులు ఎస్. బి. అహమ్మద్ బాషా, సుబాన్ బాషా, ఎన్ ఆర్ ఐ తోట కృష్ణ,దాసరి శివ, మహిళా నాయకురాళ్లు టి వి సుబ్బమ్మ, కో ఆప్షన్ సభ్యులు పత్తి రాజేశ్వరి, మరియలు, కార్యకర్తలు, లబ్ధి పొందిన మహిళలు, సి ఎం ఎం హరిప్రసాద్ రెడ్డి, సి వోలు పాల్గొన్నారు.

రా కదిలిరా సభ విజయవంతం

కృతజ్ఞతలు తెలిపిన టిడిపి నేత జయచంద్రారెడ్డి

విశాలాంధ్ర -బి.కొత్తకోట: ఈనెల 27వ తేదీ శనివారం పీలేరులో జరిగిన జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు తలపెట్టిన రా కదిలిరా సభ విజయ వంతం అయిందని తంబళ్ళపల్లి నియోజక వర్గం టీడీపీ నేత దాసరిపల్లి జయ చంద్రారెడ్డి రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం స్థానిక విలేక రులతో మాట్లా డుతూ రా కదిలిరా సభను విజయవంతం చేయడానికి నియోజకవర్గం లోని ఆరు మండ లాల నాయకులు కార్యకర్త లు, శ్రేయోభి లాషు లు చాలా కృషి చేశారని వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నడూ లేని విధంగా ఉత్సాహంగా ప్రతి ఒక్క రూ జై చంద్రబాబు జై లోకేష్ అని నినాదాలతో మార్మోగిం చారన్నారు. సభ విజయ వంతం చేయడంలో కృషి చేశారని మా నాయకుడు మాతో అభి నం దించారని ఆయన తెలి పారు . తంబళ్ల పల్లె నియోజ కవర్గంలో టీడీపీ జెండా ఎగరవేయాలని మన నాయకుడు చం ద్రబాబు నాయుదుని ముఖ్య మంత్రి చేయుటకు ప్రతి ఒక్కరూ కష్టపడాలని ఆయన పిలుపు నిచ్చారు . మన కార్యకర్తలు ఎవరికి భయప డాల్సిన అవసరం లేదని ఎవరన్నా మన జోలికి వస్తే వదిలిపెట్టే ప్రసక్తే లేదని ప్రతి నాయకుడు, కార్యకర్తలకు అండగా నిలుస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో డాబా రామ్మోహన్ పేపర్ కోట ఆంజనేయ రెడ్డి మగ్గాల భాస్కర్ మద్దినాయునిపల్లి మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భవననిర్మాణ కార్మికులకు పెండింగ్ క్లైమ్స్‌లు

వెంటనే విడుదల చేయాలి

ఏపి బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ డిమాండ్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న క్లైమ్స్‌ను వెంటనే విడుదల చేయాలని ఏపి బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. ప్రొద్దు టూరు పట్టణంలో ఏపి బిల్డిండ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూని యన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా 5వ మహాసభలు ఆదివారం సుధా థియేటర్ సర్కిల్ నుండి గీతాంజలి హైస్కూల్ వరకు నిర్వహించారు. అనంతరం గీతాంజలి హైస్కూల్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ మహాసభలకు సాకే రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. పుప్పాల సత్యనారాయణ జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 1996వ సంవత్సరంలో భవన ఇనార్మణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయగా ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం 2009 సంవత్సరంలో మన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి భవననిర్మాణ కార్మికులను ఆదుకొనుట కొరకు ఆంధ్రప్రదేశ్ భవననిర్మాణ మరియు ఇతర నిర్మాణ సంక్షేమబోర్డు ఏర్పాటుచేసి ఈ సంక్షేమబోర్డు నందు రాష్ట్ర వ్యాప్తంగా 22లక్షల మంది కార్మికులు నమోదు చేసుకొని సంక్షేమ కార్డులు పొంది సంక్షేమ ఫలాలు అనుభవిస్తూ ఉన్నారన్నారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి పనిచేయు ప్రదేశములో ప్రమాదముల వలన మరణించిన లేక సహజమరణం చెందిన లేదా ప్రమాదం వలన శాశ్వత అంగవైకల్యం లేక పాక్షికం గా అంగవైకల్యం కలిగిన కార్మికులకు వారి కుటుంబమునకు ఇచ్చే పారితోషికములతో పాటు భార్య లేదా కుమార్తెలకు 2కాన్పులకు ఇచ్చే పారితోషికములు మరియు కార్మికుల పిల్లలకు వచ్చే స్కాలర్‌షిప్పులు నిలిపివేశారన్నారు. సుమారు 32వేల పైచిలుకు క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉండట వలన కార్మికులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బి.రామ య్య, గుంటి వేణుగోపాల్, కేసిబాదుల్లా, వెంకటశివ, ఏపి అంగ న్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి మంజుల, జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీరాములు, మస్తాన్, భవన నిర్మాణకార్మిక నాయకులు చిన్నఓబన్న, లింగన్న, రామాంజ నేయులు, ఓబులేసు, పీరయ్య, బాలాజి, ఆటోయూనియన్ జిల్లా అధ్యక్షులు హరి, భవననిర్మాణ కార్మికులు సుధాకర్, సుబ్బరాయుడు, శేశారెడ్డి, సుబ్బరాయుదులు పాల్గొన్నారు.

'సీతారామయ్య'తోనే సీమ పర్యాటకానికి జీవం

విశాలాంధ్ర-కడప వైవీయూ : సిద్దవటం సీతారామయ్య కృషితోనే రాయలసీమలో ప్రధానంగా వైఎస్సార్ జిల్లాలో పర్యాటకానికి జీవం లభించిందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మధుర స్మృతులు పేరిట ఆయన సంస్మరణ సభను ఆదివారం స్థానిక ఐఎంఏ హాలులో ఇంటాక్, లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ఉమ్మడి ఆధ్వర్యంలో నిర్వహించారు. సీతారామయ్య సహచరుడు, ఇంటాక్ పూర్వ కన్వీనర్ మలిశెట్టి జానకిరాం, సీతారామయ్య కుమారులు శేషు కుమార్, రాజశేఖర్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పై సంస్థల ప్రతినిధులతో కలిసి తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన చిత్రపటానికి పూలమాల అలంకరించి పుష్పాభిషేకం చేశారు. ఇంటాక్ జిల్లా కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యాటకరంగం, ఇంటాక్, వైఎస్సార్ జిల్లా అన్నా సీతారామయ్యకు ఎంతో ఇష్టమన్నారు. ఇంటాక్ కన్వీనర్‌గా సంవత్సరం క్రితం తనకు ఆయనే బాధ్యతలు అప్పజెప్పడం తన జీవితంలో పెద్ద మలుపుగా భావిస్తున్నా మన్నారు. లయన్స్ జిల్లా అధ్యక్షులు పోతుల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ సీతారామయ్య ఆంగ్ల విద్య బోధనతోనే నేడు ప్రపంచమంతటా ఆయన శిష్యులు మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్సీ పోచంరెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ తనను ఇంటాక్‌లోకి తీసుకున్న తర్వాతే తనకు ఈ రంగంపై మక్కువ ఏర్పడి కృషి చేయగలిగామన్నారు. ఆయన కుమారుడు శేషు కుమార్, రాజశేఖర్‌లు మాట్లాడుతూ తమ తండ్రికి నిజమైన వారసులు ఈ సంస్థల సభ్యులేనని, ఇంత గొప్ప కార్యక్రమం ఏర్పాటు చేసి నివాళులర్పిస్తున్నందుకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ విద్యకుగల విలువను చెప్పిన మాట వారిలో సీతారామయ్య మొదటిస్థానంలో ఉంటారన్నారు. ఈ సందర్భంగా రాయలసీమ సంస్థ ప్యాట్రన్ పద్మప్రియ చంద్రారెడ్డి, ఎస్ఎండీ బాషా ఆధ్వర్యంలో సీతారామయ్యపై రూపొందించిన వీడియో ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. కొండూరు జనార్దన రాజు ఆధ్వర్యంలో సహచరులు మలిశెట్టి జానకిరాం, డాక్టర్ మహబూబ్‌పీర్, సవేరా వెంకటయ్యలను ఘనంగా సత్కరించారు. వారు సీతారామయ్యతో తమకుగల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు బాలగొండ గంగాధర్, డాక్టర్ ఆర్.రంగనాథరెడ్డి, లయన్ గౌరీశంకర్, ఇంటాక్ కో కన్వీనర్ పీవీ సుబ్బారెడ్డి, ఆశారేఖ ఫౌండేషన్ చైర్ పర్సన్ నాగవేణి, లెక్కల కొండారెడ్డి, పల్లేటి లక్ష్మీ కులశేఖర్, ఆచార్య రమ్యజ్యోతి, బోగాల కొండారెడ్డి, లయన్ రమేష్, ఎస్.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్‌తో ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర – రాజంపేట: మార్షల్ ఆర్ట్స్ సాధన వలన యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఊటుకూరు ఎంపీటీసీ నాగ చంద్రశేఖర్ రెడ్డి, 12 వ వార్డు కౌన్సిలర్ రెడ్డిమాసి రమేష్ నాయుడు తెలియజేశారు. ఆదివారం జిఎంసి క్లబ్ లో గల ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేఖర్ రెడ్డి, రమేష్ నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ సాధన వలన ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆత్మరక్షణ విద్యలో శిక్షణ పొందడం ఆవశ్యమని తెలిపారు. ప్రభుత్వం విద్య, ఉపాధి, ఉద్యోగాలలో మార్షల్ ఆర్ట్స్ కు స్థానం కల్పించి క్రీడాకారులను ప్రోత్సహించడం జరుగుతోందని వివరించారు. పిల్లల్ని మార్షల్ ఆర్ట్స్ నందు శిక్షణకు ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. అకాడమీ మాస్టర్ బి.సునీల్ మాట్లాడుతూ 19 మంది క్రీడాకారులు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నందు పాల్గొని ఉత్తీర్ణులై బెల్టు, సర్టిఫికెట్లు సాధించారని తెలిపారు. తమ అకాడమీ ద్వారా అనేకమంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడం జరిగిందని, సరైన సహకారం లభిస్తే దేశం గర్వించే క్రీడాకారులను అందించేందుకు ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సిద్ధంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ఉపాధ్యక్షులు బచోటి భాస్కర్, ప్రధాన కార్యదర్శి చౌడవరం నరసింహ, కోచ్ గంగారామ్, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'మానవత' డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ డైరీని ఆదివారం స్థానిక గౌతమ్ పాఠశాల ప్రాంగణంలో జరిగిన సంస్థ సమావేశం లో డాక్టర్ లక్ష్మీసుధ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంస్థ సేవా కార్యక్రమాలు ఆదర్శనీయంగా ఉన్నాయని కొనియాడారు. ఇందుకు ఆర్థికంగా భాసటగా నిలుస్తున్నదాతలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమానికి సంస్థ చైర్మన్ రఘురామిరెడ్డి అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి కల్లూరు గంగాధర్‌రెడ్డి, స్థానిక అధ్యక్ష, కార్యదర్శులు జీరెడ్డి మల్లికార్జునరెడ్డి, సుబ్బరాయుడు చేతుల మీదుగా డైరీ ఆవిష్కరణ కార్యక్రమం పూర్తయింది. అనంతరం స్థానిక ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న ఎం.ఈశ్వర్ అనే పేద విద్యార్థికి పుస్తకాల కొనుగోలు నిమిత్తం సంస్థ పక్షాన రూ.6వేలు వితరణ చేశారు. అలాగే డాక్టర్ లక్ష్మీసుధను సంస్థ ప్రతినిధులు ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో సంస్థ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-గాలివీడు: మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు. మండలకేంద్రంలోని గేటు నాలుగురోడ్ల కూడలి యందు శ్రీ దీపా బ్లడ్ బ్యాంకు రాయచోటి వారి సహకారంతో ఎస్ఎంఎస్ జ్యూస్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 46 మంది యువకులు రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదాన శిబిరంలో పెద్ద ఎత్తున యువత పాల్గొని రక్తదాతలుగా మారడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రామాంజులు, బాబ్జి, అజంతుల్లా,నజీర్, పాల్గొన్నారు.

టిడిపి ఇండియా కూటమిలోకి రావాలి

రాష్ట్రానికి తీరని ద్రోహం చేసింది బిజెపి: సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఇండియా కూటమిలోకి చేరాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర కోరారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోరుకునే బాధ్యత కలిగిన రాజకీయ పార్టీలు ఏవైనా ఇండియా కూటమిలోనే కొనసాగుతాయి అన్నారు. ప్రతిరోజు భయపడుతూ బతికే కన్నా నిలబడి పోరాడి విజయం సాధించడమే మిన్న అన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ బిజెపి కబంధహస్తాల నుండి బయటికి రావాలని సూచించారు. ఇండియా కూటమిలోని అన్ని రాజకీయ పార్టీలు అభివృద్ధి లక్ష్యంగా సమన్వయంతో కార్యాచరణప్రకటించాలని కోరారు. బిజెపి ఓటమి ద్వారానే దేశంలో లౌకిక తత్వం, ప్రజాస్వామ్యం పరిరక్షణ, భారత రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కుల రక్షణ సాధ్యమవుతుందన్నారు. దేశంలో మూడోసారి బిజెపి అధికారంలోకి వస్తే దానికి కారణం లౌకిక పార్టీల అనైక్యతే అన్నారు. ఈనెల 22 వరకు రామాలయం పేరుతో జరిగిన ప్రచారం 23వ తేదీ నుండి రాముడే మోడీ అవతారం అంటూ బిజెపి కొత్త ప్రచారానికి నాంది చుట్టిందన్నారు. బిజెపి మరోసారి అధికారం పొందేందుకు మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ దేవుడిని నిసిగ్గుగా వాడుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని సాధువులు, సంతవులు, అఘోరాలు, హిందూ మత ఉద్ధారకులు, పండితులు సైతం పుష్య మాసంలో దేవుడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట చేయకూడదని చెపుతున్న ప్పటికీ, మోడీ షాలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం రాముడు విగ్రహానికి ప్రాణప్రతిష్ట చేశారని ధ్వజమెత్తారు. రాష్ట్రానికి ఏం ప్రయోజనం చేకూర్చిందని బిజెపి కి రాజకీయ పార్టీలు మద్దతు తెలుపుతున్నాయో ప్రజలకు వివరించాలని ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఇండియా కూటమి ద్వారా బిజెపి, దానికి మద్దతిస్తున్న పార్టీల ఓటమి లక్ష్యంగా ప్రజలను పోరాటాలకు సిద్ధం చేస్తున్నదన్నారు. రానున్న ఎన్నికలలో బిజెపి, దాని అనుబంధ రాజకీయ పార్టీలను ఓడించేందుకు ప్రజలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి, సుబ్రహ్మణ్యం, విజయలక్ష్మి,కే సి.బాదుల్ల, వి.గంగా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మూలకు లలిత కళాభిరామ పింఛము వారి ఆత్మీయ పురస్కారం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆచార్య మూల మల్లి కార్జున రెడ్డి తెలుగు నాటకం – నాటక రంగానికి చేస్తున్న కృషికి లలిత కళాభిరామ పింఛము (సాంస్కృతిక సేవాసంస్థ, ఆంధ్రప్రదేశ్ – తెలంగాణ) వారు ఆత్మీయ పురస్కారాన్ని అందజేశారు. జనవరి 28వ తేదీన హైదరాబాదు రవీంద్ర భారతిలో లలితకళాభిరామ పింఛం వారు నిర్వహించిన 19వ వార్షికోత్సవ సభలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి ప్రసిద్ధ శిల్పకారుడు కళారత్న గొల్లపల్లి జయన్న మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా తెలుగు నాటకరంగానికి ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. కవిగా, రచయితగా, పరిశోధకుడిగా, నాట కకర్తగా, ప్రయోక్తగా, నటునిగా ఆయన విశిష్టతను సంపాదించుకున్నారన్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన నంది నాటకోత్సవాల్లో ఆయన రాసిన రాయలసీమ నాటక వికాసానికి ఉత్తమ గ్రంథంగా నంది పురస్కారం లభించడం ముదావహం అని అన్నారు. బహుముఖీన ప్రజ్ఞ కలిగిన మల్లికార్జున రెడ్డి మా సంస్థ ద్వారా ఆత్మీయ పురస్కారాన్ని అందుకోవడం సంతోషదాయకం అన్నారు. పురస్కార గ్రహీత మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా వివిధ రంగాల్లో నిష్ణాతులైనవారిని గుర్తించి జీవిత సాఫల్య పురస్కారాలు, ఆత్మీయ పురస్కారాలను అందజేస్తున్న లలితకళాభిరామ పింఛము వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ప్రజ్ఞాభారతి అధ్యక్షులు పద్మశ్రీ డా. త్రిపురనేని హనుమాన్ చౌదరి, సభాధ్యక్షులు కళ్ళేపు సాగరరావు, విశిష్ట అతిథులు డా. యక్కలూరి శ్రీరాములు, అన్నమరాజు ప్రభాకరరావులు, గొల్లపల్లి దంపతులు జయన్న, మంజుల తదితరులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డిని ఘనంగా సన్మానించారు.

ప్రత్యేకహోదా కోసం ప్లకార్డుల ప్రదర్శన

విశాలాంధ్ర-వేంపల్లె: వైఎస్సార్ జిల్లా వేంపల్లెలో ఆదివారం పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోసం ఆ పార్టీ శ్రేణులు ప్లకార్డుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేకహోదా ఆంధ్రుల హక్కు అన్నారు. 2014లో రాష్ట్ర విభజన జరిగిన రోజున అప్పటి యుపిఏ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ఐదేళ్ళ ప్రత్యేకహోదాతో పాటు పోలవరం నిర్మాణం బాధ్యత, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ, కడపకు ఉక్కుపరిశ్రమ, దుగరాజపట్నం ఓడరేవు తదితర అంశాలు రూపొందించారన్నారు. బిజెపి అధికారం చేపట్టి పదేళ్ళ పూర్తయినా ఇంత వరకు ఏ ఒక్క హామీ కూడా నెరవేరలేన్నారు. పైగా ప్రత్యేకహోదా ముగిసిన అధ్యాయమని బిజెపి ప్రభుత్వం చెప్పడం సిగ్గుచేట న్నారు. అలాగే విభజన అనంతరం అధికారం చేపట్టిన టిడిపి ఇప్పుడు వైసీపీ రెండు ప్రభుత్వాలు హోదా తీసుకు రావడంలో ఘోరంగా విఫలమ య్యాయని ఆరోపించారు. అదే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉంటే ఎప్పుడో విభజన అంశాలు నెరవేరేవన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రత్యేకహోదాపై తొలి సంతకం చేస్తానని, ఆ మేరకు తమ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ పలుమార్లు నిర్దిష్టమైన హామీనిచ్చారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చేది కాంగ్రెస్ అన్నారు. మాట తప్పని ప్రభుత్వంగా కాంగ్రెస్ ఖ్యాతి ఉందన్నారు. అందు వల్ల రానున్న ఎన్నికల్లో దేశంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపి, జనసేన కూటమి, వైసీపీలను చిత్తు చిత్తుగా ఓడించాలని ఆయన పిలుపునచ్చారు. కార్యక్రమం లో నరసింహారెడ్డి, రామకృష్ణ, ఉత్తన్న, బద్రి, సుబ్బరాయుడు, అమర్‌నాథరెడ్డి పాల్గొన్నారు.

మేడిపండు చందంగా జగన్ పాలన: జగన్ పాలన మేడిపండు చందంగా ఉందని మాజీ రాజ్యసభ సభ్యులు ఎద్దేవా చేశారు. జగన్ పాలన చూస్తే మేడిపండు మేలిమై ఉండు.. పొట్ట విప్పి చూడ పురుగులుండు అన్న పద్యం గుర్తొస్తొందన్నారు. ఇక కేవలం దాదాపు 70రోజులు ఓపిక పడితే జగన్ ప్రభుత్వం కుప్పకూలిపోవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

నేడు కడపకు షర్మిల రాక

విశాలాంధ్ర-వేంపల్లె: వైఎస్సార్ జిల్లా కడపకు సోమవారం ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల విచ్చేస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు వేమా నాగరాజు అలియాస్ రాజా, నరసింహారెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో తొలిసారిగా ఆమె కడపకు వస్తున్నారని, ఆ మేరకు కడప నగరంలోని జయరాజ్ గార్డెన్‌లో కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తారన్నారు. రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన పద్ధతులు తదితర అంశాలపై షర్మిల సూచనలు చేస్తారన్నారు. షర్మిల పర్యటనకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అగ్రనాయకులు పల్లంరాజు, రఘువీరారెడ్డి, తులసిరెడ్డి, శైలజానాథ్ హాజరుతారన్నా రు. కార్య క్రమానికి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

తైక్వాండో కిట్ వితరణ

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణ పరిధిలోని ఎండిఓ ఆఫీస్ ఆవరణంలో ఉన్నటువంటి అన్నమయ్య తైక్వాండో అకాడమీ విద్యార్థులకు కృష్ణాస్ లైఫ్ హాస్పిటల్ ఎండి ప్రముఖ డాక్టర్ గడికోట విన్యా సుమారు 20 వేల రూపాయల విలువచేసే టైక్వాండో కిట్ని మాస్టర్ సగినాల పిచ్చయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విన్యా మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు స్పోర్ట్స్ కూడా ఎంతో అవసరమని, తైక్వాండో సాధన వల్ల విద్యార్థులకు మానసికంగా శారీరకంగా ఎంతో ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ లు జాహిద్ అలి, జ్ఞాన సాయి ఆచారి,మనోజ్ కుమార్ నాయుడు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

విశాలాంధ్ర -రాజంపేట: ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నాల్గవ రోజు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రత్యేక శిబిరంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సుమారు 20 చెట్లను నాటారు. కొండ్లపల్లి ఎంపియుపి పాఠశాల ఆవరణలో మరియు రోడ్లకు ఇరువైపులా చెట్లను నాటారు. ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని వైవీయూ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్.వెంకటరామిరెడ్డి, వైవీయూ జువాలజీ ప్రొఫెసర్ ఎం.రాజగోపాల్‌రెడ్డి పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజంపై అవగాహన కలిగి ఉండాలన్నారు.